

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




### కార్పొరేషన్ డైరెక్టర్లుగా

## జిల్లాలో పలువురికి చోటు

కుప్పం, నవంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం 6 కార్పొరేషన్లకు సంబంధించి డైరెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధానంగా ఉమ్మడి జిల్లాలో అధికంగా ఉన్న కురబ, వన్నియకులక్షత్రియ కార్పోరేషన్, ఆర్యవైశ్య కార్పోరేషన్లలో పలువురు నేతలకు రాష్ట్రస్థాయి డైరెక్టర్లుగా అవకాశం కల్పించింది. వన్నియకులక్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్లుగా బాలసుబ్రమణ్యం, జీపాళెం తేజోవతి, (తిరుపతి), షణ్ముగం, శ్రీనివాసులు (నగరి), రాజేంద్రరెడ్డి (జిడి నెల్లూరు), మిన్నల్ రవి, చిన్నారెడ్డి, చర్లోపల్లి సుబ్రమణ్యం (శ్రీకాళహస్తి), మునిరత్నంరెడ్డి (చంద్రగిరి), ఆర్. చంద్రశేఖర్, రుద్రప్ప, చంద్రశేఖర, డివి అరుణాచలం, పెద్ద చిన్నప్ప వామన (కుప్పం), సెల్వం కోలవి (సూళ్లూరుపేట)లకు చోటు దక్కింది. కురబ కార్పోరేషన్‌లో డైరెక్టర్లుగా ఎం.రాజగోపాల్ (కుప్పం), సుబ్రమణ్యం గౌడు (పలమనేరు), రమణ (పుంగనూరు), వలిగట్ల వెంకటరమణ (పీలేరు)కు చోటు లభించింది. అలాగే ఇక ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టరుగా వివిస్ బద్రినారాయణ (చంద్రగిరి)కి అవకాశం లభించింది.

## 18న టిటిడి ధర్మకర్తలమండలి తొలి సమావేశం

తిరుమల, నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:



నూతనంగా నియామకమైన టిటిడి ధర్మకర్తలమండలి తొలి సమావేశం ఈనెల 18వతేదీ అన్నమయ్య భవనంలో జరగనుంది. తిరుమల పవిత్రతను కాపాడటం, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, పలు అభివృద్ధికి సంబంధించి ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన టిటిడి బోర్డు ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. సామాన్య భక్తులకు దర్శనం మరింత సౌలభ్యం చేసే అంశం, కల్తీనెయ్యిఘటన, ఇంజనీరింగ్ నిధులు పక్కదారిపట్టించడం, దుబారా చేయడం వంటి వాటిపై దృష్టి సారించి చర్చించే అవకాశం ఉంది. సభ్యులకు దర్శనాలకు సంబంధించి కోటా కూడా వెల్లడైంది. ప్రతిరోజూ సోమవారం నుండి గురువారం వరకు ఒక్కో బోర్డు సభ్యునికి 20 విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు, 300 రూపాయలు సుపథం దర్శనాలు 20 టిక్కెట్లు, వారంలో సుప్రభాతం 4 టిక్కెట్లు, కల్యాణోత్సవం వారంలో 4టిక్కెట్లు, తోమాల, అర్చన సేవలు వారంలో 2 టిక్కెట్లు ఇలా కేటాయించేలా ఉత్తర్వులు జారీచేశారు.

## శాసనసభ విప్‌గా డా॥ థామస్..
## మండలి విప్‌గా ఎమ్మెల్సీ డా॥ కంచర్ల

చిత్తూరు, కుప్పం, నవంబర్ 12 ప్రభాతవార్త





ఏపి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం శాసనసభ, శాసనమండలిలకు ప్రభుత్వ చీఫ్‌విప్, విప్‌లను మంగళవారం నియమించింది. శాసనసభ విప్‌గా గంగాధర నెల్లూరు శాసనసభ్యుడు డా॥ థామస్‌ను నియమించారు. అదేవిధంగా శాసనమండలిలో ప్రభుత్వ విప్‌గా తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కుప్పం తెదేపా సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్‌ను నియమించారు. కాగా ఎమ్మెల్యేగా డా॥ థామస్ తొలిసారి గెలిచి ప్రభుత్వ విప్‌గా నియమితులయ్యారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీగా తొలిసారి గెలిచిన డా॥ కంచర్ల శ్రీకాంత్ సైతం మండలి విప్‌గా నియమితులు కావడం విశేషం. సిఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు విప్‌ల పోస్టులు దక్కడం పట్ల తెదేపా శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమె మ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ సిఎం చంద్రబాబు ఆశీస్సులతో ఆయన సొంత నియోజకవర్గం కుప్పంలో తెదేపా బాధ్యతలు సైతం నిర్వహిస్తున్న విషయం విదితమే.

# అయోమయంలో ఆశావహులు!

### నామినేటెడ్ పదవుల కోసం తెలుగుతమ్ముళ్ళలో ఉత్కంఠ



ప్రభాతవార్త-తిరుపతి:

"అడగందే అమ్మఅయినా పెట్టదు"అనే చందంగా ఎన్‌డిఎ కూటమి నేతృత్వంలోని ప్రభుత్వంలో మళ్ళీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టడంతో నామినేటెడ్ పదవులకోసం తెలుగుతమ్ముళ్ళు తమ జాబితాను అధిష్టానంకు అందజేశారు. ఈ జాబితా చాంతాడంత ఉండటంతో పార్టీకోసం దశాబ్దాలుగా కష్టపడుతున్న నేతలు, కార్యకర్తల గుర్తింపుకు నామినేటెడ్‌పదవులు కట్టబెడతారని ఆశావహులైన కూటమి పార్టీల నేతలు ,ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు వేచిచూస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు భర్తీచేసిన పలు కీలకమైన నామినేటెడ్ పదవుల్లో సొంత జిల్లాలో తిరుపతి, చిత్తూరుజిల్లాల్లో నేతలకు పదవులు ఇచ్చారు. ఇంకా కొన్ని కార్పొరేషన్‌లు, అభివృద్ధి సంఘాలకు డైరెక్టర్ పదవులు భర్తీ కావలసి వుంది. అయితే దాదాపు ఉభయ జిల్లాల్లో మూడు నాలుగుదశాబ్దాలుగా పార్టీకోసం కష్టపడిన నేతలే ఉన్నారు. వీరంతా ఇప్పుడు డైరెక్టర్‌పదవులు చేజిక్కించుకోవడానికి విముఖతగానే ఉన్నారు. 2019-24 మధ్యకాలంలో ఉభయ చిత్తూరుజిల్లాలో టిడిపి నేతలు కొందరు వైసిపికి కోవర్టులుగా మారారనే ఆరోపణలతో ఫిర్యాదులు అధినేత వరకు చేరాయి. అంతేగాక పార్టీలో ఉంటూ ప్రజలకు ,కార్యకర్తలకు దూరమయ్యారనే నేతలు కూడా ఉండటం మరో విశేషం. ఈ నేపథ్యంలో సిఎం సొంత జిల్లాలో పార్టీని నమ్ముకున్న నేతలు చాలామంది వరకు ఉన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ వీరంతా ఇప్పటికీ టిడిపిని వీడటానికి ససేమిరా అంటున్నారు. అయితే ఈ దఫా విశ్వాసపాత్రులైన నాయకులను గుర్తించి నామినేటెడ్ పదవులు కట్టబెట్టకపోతే పరిస్థితి దారుణంగా ఉంటుందనే సంకేతాలు వినిపిస్తున్నాయి. గత ఐదేళ్ళలో పార్టీని వీడిన నేతలు లేకపోలేదు. పార్టీపై విసిగి ,అధినేత తీరుతో అలిగిన నేతలను బుజ్జగించే వారే లేకపోయారు. అతికష్టంమీద ఇప్పుడు అధికారంలో ఉన్నప్పటికీ తమకు ఆదరణ ఉంటుందనే విశ్వాసం కొందరు సీనియర్లు వెలిబుస్తున్నారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకోసం కష్టపడి ప్రజలకు చేరువై 13చోట్ల ఎమ్మెల్యేలను గెలిపించడంలో కార్యకర్తలు ,కొందరు నేతల పనితీరు ఎంతైనా ఉంది. దీన్ని గుర్తించే అధినేతను ప్రసన్నం చేసుకునేందుకు తమ తమ పనితీరును, గతంలో పడిన కష్టాన్ని తెలియజేస్తూ తమకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ,ప్రజాసేవకు మరింతగా కష్టపడి పనిచేస్తామని యువత, పార్టీలో సీనియర్ నాయకులు తమ జాబితాను ఏకంగా అధినేతకే అందజేశారు. అందరికీ న్యాయం చేస్తానని, కష్టపడిన వారికి పదవులు ఇస్తానని భరోసా నిచ్చారనేది కార్యకర్తల నమ్మకం. అయితే ఇప్పుడు అందుకు భిన్నంగా పార్టీలో పరిస్థితులు మారుతున్నాయనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో నేతలు సుగుణమ్మ, రాష్ట్ర కార్యదర్శులు సూరాసుధాకర్‌రెడ్డి, పుష్పావతియాదవ్, బుల్లెట్‌రమణ, ఇనుకొండ సుబ్రమణ్యం, మబ్బుదేవనారాయణరెడ్డి, దంపూరి భాస్కర్‌యాదవ్ , బి.శ్రీధర్‌వర్మ, కంకణాల రజినీకాంత్‌నాయుడు, ఆర్‌సి మునికృష్ణ , డాక్టర్ సప్తగిరిప్రసాద్, చంద్రగిరి నుండి ఇద్దరు బలమైన నాయకులు, చిత్తూరు నుండి ఇద్దరు నేతలు, శ్రీకాళహస్తి నుండి ఇద్దరు నేతలు, నగరి నుండి ఇద్దరు నేతలు, సత్యవేడు నుంచి ఇద్దరు నేతలు, పూతలపట్టునుండి ఇద్దరు నేతలు, గూడూరు, జిడినెల్లూరు నియోజకవర్గం నుండి కొందరు నేతలు పదవులు వస్తాయని ఆశిస్తున్నారు. అయితే వీరిలో ఎవరికి దక్కుతాయనేది మాత్రం ముచ్చటగా మూడవసారి వెలువడే ప్రకటన పై నేతల్లో ఉత్కంఠతే.

### బడి పిల్లల పడవలకు

## కొత్త ఇంజన్లు ఏర్పాటు





తడ, నవంబర్ 12 ప్రభాతవార్త

తడ మండలం ఇరకందీవి నుంచి పడవలపై తమిళనాడుకు చదువు కోసం వెళుతున్న విద్యార్థుల సమస్యను తిరుపతి జిల్లా కలెక్టర్ పరిష్కరించారు. ఇరకం నుంచి పడవలపై పాఠశాల చదువు కోసం తమిళనాడులోని సున్నాంబుగోళంకు 40 మంది విద్యార్థులు నిత్యం వెళుతుంటారు. ఈ బోట్లకు సక్రమమైన ఇంజన్లు లేకపోవడంతో ప్రయాణం ఆలస్యమవుతూ ప్రమాదాలకు గురవుతుండేవారు. ఇటీవల తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తికి ఇరకం గ్రామస్థులు ఈ సమస్యను తెలియజేయడంతో ఆయన కలెక్టర్‌తో మాట్లాడారు. దీంతో రెండు బోట్లకు కొత్త ఇంజన్లు కొనుగోలుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ నిధులు మంజూరు చేసినట్లు ఎంపీ వర్గం వారు పేర్కొన్నారు. మరబోట్లకు కొత్త ఇంజన్లు అమర్చడం వల్ల విద్యార్థులు ధైర్యంగా పడవలపై ప్రయాణం చేసే అవకాశం లభించిందని, ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఎంపీ గురుమూర్తి, కలెక్టర్ వెంకటేశ్వర్‌లకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## శాస్త్రోకంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

కాణిపాకం, నవంబర్ 12 ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో మూడు రోజుల పాటు జరుగనున్న పవిత్రోత్సవాలు మంగళవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ, కాణిపాకం దేవస్థానంల ఆధ్వర్యంలో ఆలయంలో ఈ పవిత్రోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈమేరకు ఆలయ అలంకార మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక వద్ద వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చకులు సాయంత్రం 5గంటలకు నిర్వహించిన అనుజ్ఞ, విఘ్నేశ్వరపూజ, వాస్తు శాంతి, పుణ్యాహావాచనం, మృత్సంగ్రహణం, రక్షాబంధనం, స్థండిల మండలేశ్వర పూజ, గంధపవిత్ర సమర్పణ విశేష ద్రవ్యాహుతి, పూర్ణాహుతి, దీపారాధన, ప్రసాద వినియోగం వంటి పూజాధి కార్యక్రమాలతో మూడు రోజుల పాటు జరిగే పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఏఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, ప్రధాన అర్చకులు గణేష్ గురుకుల్, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ అటవీ భూములలో

## వ్యవసాయం చేయడం చట్టరీత్యా నేరం

### జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 12, ప్రభాతవార్త: అటవీ భూములలో వ్యవసాయం చేయడం చట్టరీత్యా నేరమని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ వి సి హాల్ నందు ఆదవరం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని ఆక్రమణకు గురైన అటవీ భూములు పై కే వి బి పురం మండలం కలత్తూరు గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ , డి ఎఫ్ ఓ , సబ్ డి ఎఫ్ ఓ, ఆర్, డి ఓ శ్రీకాళహస్తి, పుత్తూరు డి ఎస్ పి, అగ్రికల్చరల్ అధికారులతో, కే వి బి పురం తహశీల్దారు, కలత్తూరు గ్రామ రైతులు, నాయ కులుతో అటవీ, రెవెన్యు భూముల ఆక్రవణలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలత్తూరు భూ ఆక్రమణలకు సంబంధించి అటవీ ప్రాంత భూములందు వ్యవసాయం చేయడం చట్ట రీత్యా నేరం అని తెలుపుతూ గతంలో రెవిన్యూ భూముల్లో వ్యవసాయం చేసుకునే వారు గతంలో వారికి డి కే టి పట్టాలు ఇవ్వడం జరిగిందని అందులో వ్యవసాయం చేసుకుంటే ఎటువంటి అభ్యంతరాలు లేవని తెలిపారు. కలత్తూరు గ్రామ రైతులు అటవీ ప్రాంతంలో దాదాపు 30 ఎకరాల లో పంటలు వేసారని మా దృష్టికి వచ్చిందని కాని రైతులు నష్ట పోకూడనే ఉద్దేశ్యంతో వేసిన ఒక పంటను సాగు చేసుకోవడానికి మాత్రమె అనుమతినిస్తున్నామని ఈ అటవీ ప్రాంత భూములలో కలత్తూరు గ్రామ రైతులు తిరిగి ఎటువంటి పంటలు వేయరాదని తెలిపారు. ప్రభుత్వ రెవిన్యూ, అటవీ భూములలో వ్యవసాయం చేయాలనీ చూస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. సంబందిత అధికారులు , కలత్తూరు రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

### -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




పలమనేరు, నవంబర్ 12, ప్రభాతవార్త:

రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని పలమనేరు, కుప్పం డివిజన్ పరిధిలోని తహసీల్దార్‌లకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం పలమనేరు, కుప్పం డివిజన్ తహసీల్దార్‌లతో ఆయన మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డివిజన్ పరిధిలో గ్రామ సభలలో వచ్చిన అర్జీల తక్షణం పరిష్కారించాలని సూచించారు. రెండు డివిజన్ పరిధిలో అధిక సంఖ్యలో ఆర్‌ఓఆర్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కేసుల విచారణలో సుమారు 5 నుండి 10 కేసుల పరిష్కారించాలని తెలిపారు. డికేటి భూముల వివరాలు పూర్తి స్థాయిలో పరిశీలించి నివేదికలను త్వరితగతిన అందజేయాలన్నారు. ప్రభుత్వ నిర్వహించిన గ్రామ సభలలో 90 శాతం రీ సర్వే సమస్యలపై అర్జీలు రావడం జరిగిందని, గ్రామాలలో అధికంగా ఎల్‌పిఎం నెంబర్ల క్రమబద్ధీకరణ, జాయింట్ ఎల్‌పిఎం నెంబర్లతో రైతులు సమస్యలను ఎదుర్కొంటున్నారని క్షేత్ర స్థాయిలో భూములను పరిశీలించి జాయింట్ ఎల్‌పిఎం నెంబర్ల తొలగింపు చేపట్టాలని తెలిపారు. రైతుల సమస్యలను అధికారులు తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులపై ఫిర్యాదులు వస్తే తక్షణం వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం రెండు డివిజన్ పరిధిలోని పెండింగ్ ఆర్‌ఓఆర్ కేసులు, భూ సమస్యలు, డికేటి భూముల రికార్డులు ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి, డిఆర్‌ఓ మోహన్ కుమార్, పలమనేరు ఆర్‌డిఓ భవాని, కుప్పం ఆర్‌డిఓ శ్రీనివాసులు రాజు, రెండు డివిజన్ పరిధిలోని తహసీల్దార్‌లు, డిటిలు సర్వేయర్లు పాల్గొన్నారు.

### మాటలొస్తాయని వదలిపెడితే

## ప్రాణాలే పోయాయి

శ్రీకాళహస్తి, నవంబర్ 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తికి చెందిన ఓ ఉపాధ్యాయుని కుమార్తెను మాటలు వస్తాయని పట్టణానికి సమీపంలోని ఓ బదిరుల పాఠశాలలో వదలిపెట్టగా రెండు రోజులకే ఆ చిన్నారి మృత్యువాత పడ్డ సంఘటన కంటనీరు తెప్పించిందని శ్రీకాళహస్తి డివైయస్‌పి నరసింహామూర్తి మంగళవారం వివరించారు. ఆయన అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తికి చెందిన ఓ ఉపాధ్యాయుని కుమార్తె పెద్దిలహరి(6) పుట్టుకతోనే మానసిక దృఢత్వం లేకుండా, మాటలు రాకపోవటంతో ఇతర ఆరోగ్య సమస్యలు ఉండటంతో పట్టణానికి సమీపంలోని బదిరుల పాఠశాలలో వదలిపెట్టారు. రెండు రోజుల క్రితం వారు పాఠశాలలో చేర్చారు. మంగళవారం మధ్యాహ్నం ఉపాధ్యాయులు పిల్లలను భోజనాలకు వదలిపెట్టారు. అయితే లహరి కనబడలేదు. దాంతో నిర్వాహకులు సమాచారం ఇవ్వటంతో తమ సిబ్బంది చుట్టుపక్కల వెదికారన్నారు. కానీ లహరి పక్కనే ఉన్న కాలువలో పడి మృతి చెందినట్లు గుర్తించామని డివైయస్‌పి నరసింహామూర్తి వివరించారు. ఈ విషయాన్ని చిన్నారి తల్లిదండ్రులకు అందించామన్నారు. కేసు నమోదు చేసి టూటౌన్ పోలీసులు విచారిస్తున్నారని డివైయస్‌పి తెలిపారు.

## సిఎం సొంత జిల్లాలో విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూత

### గతం కంటే మిన్నగా బడ్జెట్.. 500కోట్లు కేటాయింపు !!

కుప్పం, నవంబర్ 12 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు సొంత ఉమ్మడి జిల్లాలోని సరస్వతీనిలయాలు అయిన విశ్వవిద్యాలయాలకు ఎన్డీయే ప్రభుత్వం బడ్జెట్‌లో ఆర్థిక ంగా చేయూత అందించింది. గతంతో పోల్చితే ఉమ్మడి జిల్లాలో ఉన్న విశ్వవిద్యాలయాలకు ఈసారి బడ్జెట్‌లో సుమారు 500 కోట్ల రూపాయలను కేటాయించింది. తద్వారా విశ్వవిద్యాలయాలు ఆర్థికంగా కొంత నిలదొక్కుకుంటాయనే భావించాలి. ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంకు 2024- 25 సం॥కు గాను 226.38.50కోట్ల బడ్జెట్‌ను కేటాయించారు. 2023-24లో 211.83కోట్లు, 2022-23లో 263కోట్లు కేటాయిం చారు. అలాగే తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంకు 2024-25కు గాను 72.33కోట్లు కేటాయించారు. అదే 2023- 24లో 51.74 కోట్లు, 2022-23లో 52.22కోట్లు కేటాయించారు. తిరుపతి ఎస్వీ వెటర్నరీ వర్సిటీకి 2024-25కు గాను 153 కోట్లు కేటాయించారు. 2023-24లో 127.85కోట్లు కేటాయించారు. ఇక జిల్లాల విభజన అనంతరం చిత్తూరు జిలా ్లలో ఉన్న ఏకైక వర్సిటీ ద్రవిడ విశ్వవిద్యాలయంకు 2024-25కు గాను 27.81.01కోట్ల రూపాయలను కేటాయించారు. అదే 2023-24లో 23.17కోట్లు, 2022-23లో 18.48కోట్లు కేటాయించారు. శ్రీసిటీలో ఏర్పాటు చేస్తున్న ఐఐటికి 19.52కోట్లు కేటాయించారు. దీంతో ఉమ్మడి జిల్లాలో ఉన్న విశ్వవిద్యాలయాలకు ఐదువందల కోట్ల మేర బడ్జెట్ కేటాయించారు. కాగా నెల్లూరు జిల్లాలోని విక్రమ సింహపూరి వర్సిటీకి 2024-25కు గాను 20.69కోట్లు కేటాయించారు. అదే 2023-24లో 14.36కోట్లు, 2022-23లో 17.78కోట్లు కేటాయించారు.

### తిరుపతిలో హోటళ్ళపై

## ఫుడ్‌సేఫ్టీ అధికారులు కొరఢా !

### -నాణ్యతలేని ఆహారపదార్థాలు వడ్డిస్తున్నట్లు గుర్తింపు



తిరుపతి, నవంబర్ 12ప్రభాతవార్త: ఆధ్యాత్మికనగరం తిరుపతిలో పలు హోటళ్ళలో నాణ్యతలేని, నిషేధిత రంగులు కలిపిన ఆహారపదార్థాలు యాత్రికులకు ,నగరవాసులకు వడ్డిస్తున్న ట్లు తిరుపతి జిల్లా సమాచార కేంద్రం, హార భద్రత పరిరక్షణ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. పలు హోటళ్ళలో నిషేధిత రంగులు కలిపిన చైనాసాల్ట్‌లాంటి వాడుతుండటం, ఫ్రిడ్జ్‌లో ఉంచిన కుళ్ళిన మాంసం తదితరాలను గుర్తించారు. హోటళ్ళలో యాత్రికులు, నగరప్రజలు కోరిన సమయంలో రెండుమూడురోజుల ఆహారపదార్థాలు అప్పటికప్పుడు వేడిచేసి వడ్డిస్తుండటాన్ని కనుగొన్నారు. పలు హోటళ్ళలో అపరిశుభ్ర వాతావరణం ఉండటంతో కేసులు నమోదు చేశారు. నాణ్యత లేని, కుళ్ళిన, పాచిన ఆహారపదార్థాలు వడ్డిస్తే ఆహారభద్రత ప్రమాణాల చట్టం 2006 ప్రకారం లక్షరూపాయలు నుండి 5లక్షల వరకు జరిమానాతోబాటు జైలుశిక్ష ఉంటుందని హెచ్చరించారు. తిరుపతి ఆహారపరిరక్షణ భద్రత అధికారి మద్దిలేటి, జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు రాజారెడ్డి, కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, చంద్రశేఖర్, సుమన్ పాల్గొన్నారు. నాసిరకం, నాణ్యతలేని ఆహారంతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని ఫిర్యాదులతో ఈ తనిఖీలు చేయడం జరిగిందన్నారు.

### సత్యవేడు మండలం సరిహద్దుల్లో

## ఆగని రేషన్ దందా...

### న కొల్లడంలో అక్రమంగా దాచిన 72 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత



కొల్లడంలో అక్రమంగా దాచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న డీఎస్పీ, సీఐ

సత్యవేడు, నవంబరు 12 ప్రభాతవార్త: సత్యవేడు మండలం కొల్లడం ఎస్టీ కాలనీలో అక్రమంగా దాచి ఉంచిన 72 బస్తాల రేషన్ బియ్యాన్ని శ్రీసిటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ బియ్యం నిల్వపై సమాచారం అందడంతో శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వరరావు ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో సోమవారం రాత్రి కొల్లడంలో దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో కొల్లడం ఎస్టీ కాలనీలో నివసిస్తున్న పోలయ్య ఇంట్లో దాచి ఉంచిన 72 బస్తాల రేషన్ బియ్యం బయటపడింది. ఈ సందర్భంగా శ్రీసిటీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.వి.శ్రీనివాసులు మాట్లాడుతూ అక్రమ రేషన్ బియ్యం నిల్వకు సంబంధించి కొల్లడం గ్రామానికి చెందిన రమేష్, బాలరాజుకు అదుపులోకి తీసుకున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం 3600కేజీలు ఉంటుందన్నారు. కాగా కొల్లడం గ్రామంలోని నివసిస్తున్న ముత్యాలయ్య, పోలయ్య, కన్నయ్య తదితరులు శ్రీసిటీ పరిధిలోని గొల్లపాళెం, చెరివి, చిగురుపాళెం, ఇరుగుళం, అల్లవారిపాళెం తూర్పు తదితర ప్రాంతాల్లో రేషన్ బియ్యాన్ని సేకరిస్తూ ఇక్కడ నిల్వ చేయడం సర్వసాధారణంగా మారిపోయింది. ఈ ప్రాంతంలోనే గాక వరదయ్యపాళెం మండలంలో కొన్ని ప్రాంతాల్లో కూడా వీరు బియ్యం సేకరిస్తూ కొల్లడం ఎస్టీ కాలనీ పోలయ్య ఇంట్లో నిల్వ చేయడం కొనసాగుతుంది. పోలీసులు అదుపులో తీసుకున్న బియ్యం స్మగ్లర్లు రమేష్, బాలరాజు, గడిచిన మూడేళ్లుగా భారీ స్థాయిలో రేషన్ బియ్యం దందాకు పాల్పడుతూ అక్రమంగా సూళ్లూరుపేట వంటి ప్రాంతాలకు తరలిస్తున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న శ్రీసిటీ పోలీసులు దీనిపై లోతైన విచారణ జరపాలన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. రేషన్ బియ్యం ఎక్కడికి తరలిస్తున్నారు..?అక్కడ కొనుగోలు చేసే బడా స్మగ్లర్లు ఎవరు...? ఇందులో తెర వెనుక పాత్రదారులు ఎవరు...? తదితర విషయాలను విచారణలో నిగ్గు తేల్చి శ్రీసిటీ పోలీసులు బయట పెట్టాలన్న వాదన సర్వత్ర వినిపిస్తోంది. అయితే కొల్లడం గ్రామంలో దాచి ఉంచిన అక్రమ బియ్యం స్వాధీనంపై కేసు నమోదు చేసినట్టు సీఐ శ్రీనివాసులు తెలిపారు.

## నేడు కంగుందిలో ప్రజాదర్బార్



**కుప్పం, నవంబర్ 12 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బుధవారం కుప్పం మండలం కంగుంది గ్రామం లో ప్రజా దర్బార్ - మన పంచాయతీకే మన ప్రభుత్వం కార్యక్రమం చేపడుతు న్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఉదయం 10గంటలనుంచి సాయంత్రం 5గంటల వరకు ఈకార్యక్రమాన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలను ంచి సమస్యలు అడిగి తెలుసుకుని మధ్యాహ్నంపైన నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సాధ్యమైనన్ని సమస్యలకు అక్కడే పరిష్కారమార్గం చూపుతామన్నారు. 89 పంచాయతీల్లోను ఈ కార్యక్రమం కొనసాగిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, టిటిడి బోర్డుసభ్యులువైద్యంశాంతారా ం,సమన్వయకమిటీకన్వీనర్ఆర్.చంద్రశేఖర్ తదితరులు హాజరవుతారన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్వాధీనం

**కుప్పం, నవంబర్ 12 ప్రభాతవార్త** అక్రమ మద్యం విక్రయాలపై కుప్పం ఎక్సైజ్ సిఐ నాగరాజ, పలమనేరు బిఎంపిపి ఎక్సైజ్ సిఐలు తమ సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. రామకుప్పం మండలం బగళనత్తంలో జ్యోతి, శాంతిపురం మండలం గట్టూరులో అప్పరబానుల వద్దనుంచి అక్రమంగా నిల్వ ఉంచిన 36 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేశారు.

## తెదేపా సభ్యత్వంతో భవిష్యత్తుకు భరోసా

**కుప్పం, నవంబర్ 12 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుతో కుటుంబీ కుల భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని నియోజకవర్గ టిడిపి విస్తరణ కమిటీ సభ్యుడు కె.కన్నన్ పేర్కొన్నారు. మంగళవారం కొత్తపేట 14వవార్డులో క్లస్టర్ ఇన్‌చార్జ్ సత్యేంద్ర శేఖర్, యూనిట్ ఇన్‌చార్జ్ అప్పుల అధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ప్రజలు స్వచ్ఛందంగా సభ్యత్వాలు పొందాలని వారు కోరారు. కొత్తపేటలో కన్నన్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున సభ్యత్వాలు పొందడం హర్షించదగ్గ విషయమన్నారు. సీనియర్ నేత కుప్పుస్వామి ఈసందర్భంగా తెదేపా సభ్యత్వ నమోదును పొందారు. కార్యక్రమంలో నేతలు కృష్ణ, గోపి, మైఖేల్, మదన్ పాల్గొన్నారు.



## రాష్ట్రకురబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా రాజగోపాల్

**కుప్పం, నవంబర్ 12 ప్రభాతవార్త** రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కుప్పం మండలం వానగుట్టపల్లికి చెందిన ఎం.రాజగోపాల్ నియమితులయ్యారు. ఇతను జిల్లా పార్లమెంటరీ పార్టీలో బిసి విభాగం నాయకుడిగా ఉన్నారు. నియోజకవర్గంలో కురబ కులస్తుల తరపున డైరెక్టర్ అవకాశం విద్యావంతుడైన రాజగోపాల్‌కు కల్పించారు. ఇతనికి పదవి రావడం పట్ల కురబ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు మినరల్ వాటర్ అందిస్తున్న దాత



**వి.కోట, నవంబర్ 12 ప్రభాతవార్త** తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాల రుణం తీర్చుకునేందుకు ఎండిహెచ్ ఫౌండేషన్ అధినేత పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చి తనవంతు సాయం చేస్తున్నారు. మండలంలోని కరిప్పల్లి హైస్కూల్‌లో చదివిన ఇతను గత ఐదేళ్లుగా పాఠశాల విద్యార్థులకు మినరల్ వాటర్ అందిస్తూ ప్రతినెలా ఆ మొత్తాన్ని హెచ్‌ఎం సురేంద్రరావుకు అందిస్తున్నారు. పవన్ కళ్యాణ్ చేస్తున్న సేవను స్థానికులు అభినందించారు.

## సేంద్రీయ్య వ్యవసాయంతో అధిక లాభం



**శాంతిపురం, నవంబర్ 12 ప్రభాతవార్త** సేంద్రీయ వ్యవసాయంతో రైతులకు అధిక లాభం కలుగుతుందని ఎఒ అపోజి సూచించారు. అబకలదొడ్డి, జంగాలపల్లి, కెనమాకు లపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా రైతులకు ప్రభుత్వ పథకాలు, రాయి తీలు వివరించారు. మునగ, మామిడి, రాగి సాగులో సేంద్రీ య వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. ఆర్‌ఎస్‌కె ఇన్‌చార్జ్‌జయప్రకాష్, చంద్రు, రాజేశ్వరి, చెంగలరాయలు, రెడ్డెమ్మ, రైతులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా చంద్రబాబు



**శాంతిపురం, నవంబర్ 12 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సిఎం చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని మాజీ సర్పంచ్ జనార్ధనరెడ్డి, మాజీ వైస్‌ఎంపిపి ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని అనికెర పంచాయతీలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు చేపట్టారు. ఈస ందర్భంగా వారు మాట్లాడుతూ వంద రూపాయల సభ్యత్వం తీసుకునే కార్యకర్తలకు 5లక్షల భీమా సౌకర్యం కల్పిస్తున్న పార్టీ తెదేపానన్నారు. ప్రజలు ముందుకు వచ్చి సభ్యత్వ నమోదు పొందాలని కోరారు. కార్యక్రమంలో నేతలు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## యువతరంగ్‌లో ప్రతిభను చాటిన ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు




**తిరుపతి విద్య, నవంబర్ 12 ప్రభాతవార్త:** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన యువ తరంగ్ -2024 నందు శ్రీ గోవింద రాజ స్వామి ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు చక్కని ప్రతిభను చాటారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సత్యనారాయణ తెలిపారు.ఎస్వీ యూనివర్సిటీ వారు నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ యూత్ ఫెస్టివల్ లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాల పోటీలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు.ఈ పోటీలలో యస్.జి.ఎస్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు జానపదం లో సేరుఖ వాణి,పూర్ణిమ,ద్రాక్షయిని,శివజ్యోతి,నాగప్రీతి,జాహ్నవి గ్రూప్ వాల్లు,కూచిపూడి నృత్యం లో తనీమా అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి సాంస్కృతిక పరంగా కళాశాల పేరును ఇనుమడింపచేసింది.ఈ కార్యక్రమంలో చక్కని ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా.బి సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డి.పరమేశ్వర,ఫైన్ ఆర్ట్స్ కన్వీనర్ డా.జె కొండలరావు, డా.యం.

## కాణిపాకంలో లాడ్జీల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**కాణిపాకం, నవంబర్ 12 ప్రభాతవార్త:**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలో ప్రయివేటు లాడ్జీలను స్థానిక పోలీసులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై ధరణీధర ఆధ్వర్యంలో పోలీసులు లాడ్జీల్లో ఆకస్మికం తనిఖీలు నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయా లాడ్జీల్లో పలు రికార్డులను పరిశీలించారు. ముఖ్యంగా లాడ్జీల్లో అద్దెకు వసతి పొందుతున్న వారి వివరాలను, లేబర్ రిజిస్ట్రేషన్ పత్రాలను తదితర రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా లాడ్జీల్లో గదులు అద్దెకు తీసుకునే వారి వివరాలకు సంభదించి గుర్తింపు కార్డులను తీసుకోవాలని, అనుమానితుల కదలికలు వుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై ధరణీధర తెలిపారు. ముఖ్యంగా లాడ్జీల్లో జూదం, వ్యభిచారం వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా వుండగా సాయంత్రం అగరంపల్లె క్రాస్‌లో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా త్రిబుల్ రైడింగ్, రికార్డులు, నెంబర్ ప్లేట్‌లు సక్రమంగా లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈతనిఖీల్లో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు సేంద్రియ విధానాలకు మక్కువచూపాలి : ఏఓ

**పెద్దపంజాణి, నవంబరు 12 ప్రభాతవార్త :**



రైతులు సేంద్రియ వ్యవసాయ విధానాలపై మక్కువచూపాలని మండల వ్యవసాయఅధికారి రఖీభా సూచించారు. మంగళవారం మండలంలోని కోగిలేరు, పెద్దపంజాణి రైతు సేవా కేంద్రాలపరిధిలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు బిందుసేద్యంపరికరాలను రాయితీలో అందిస్తుందని తెలిపారు. సిరికల్చర్ అధికారి జి.వి.ఆర్.చౌదరి మాట్లాడుతూ పట్టుశాఖద్వారా రైతులకు అమలు చేస్తున్న పథకాలు,రాయితీలను వివరించారు. పశువైద్య అధికారి వినిత మాట్లాడుతూ లంపిస్కిన్ డిసీజ్ కేసులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వాక్సిన్ అశ్రద్ధ చేయకుండా తప్పకుండా వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోగిలేరు సర్పంచ్ రమేష్‌బాబు ,వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు,విఎస్‌ఏ నరేష్,విహెచ్‌ఏ శ్రీనివాసులు,రైతులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తుచర్యలు తీసుకోవాలి

**పెద్దపంజాణి, నవంబరు 12 ప్రభాతవార్త :** వాతావరణంలో మార్పుల దృష్ట్యా గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకచర్యలు తీసుకోవాలని ఎంపిడీఓ బాలాజీ ఆదేశించారు.మంగళవారం లింగాపురం,అమ్మరాజుపల్లి ,ముధరంపల్లి గ్రామపంచాయతీల్లో చేపడుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో డ్రైనేజీలను శుభ్రంచేయడం,బ్లీచింగ్‌చల్లడం, మంచినీటిట్యాంకులను శుభ్రపరిచి బ్లీచింగ్‌చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.అలాగే వైద్యసిబ్బంది సైతం ప్రజలకు అంటువ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. కాగా లింగాపురం గ్రామపంచాయతీలో జరుగుతున్న యు.డి.ఐ.డి సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు.ప్రత్యేక ప్రతిభావంతులకు యు.డి.ఐ.డి తప్పనిసరిగా చేయుంచుకోవాని సూచించారు.అనంతరం అమ్మరాజుపల్లిలో హౌస్‌హోల్డ్ జియో టాకింగ్ ప్రక్రియను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి శారదాదేవి,పంచాయతీ సర్పంచులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కురబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సుబ్రమణ్యం గౌడు

**పలమనేరు,నవంబర్ 12,ప్రభాతవార్త:**



టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి,పలమనేరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సుబ్రమణ్యం గౌడును కురబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.గత 15 సంవత్సరాలుగా తెలుగు దేశం పార్టీలో కీలకంగా పని చేస్తున్న ఆయన 2024 ఎన్నికలలో టిడిపి గెలుపుకు కీలకంగా కృషి చేశారు.పలమనేరు నియోజకవర్గంలోనే ఆయనకు కేటాయించిన ఎన్నికల బూత్ నెం.266లో 476 ఓట్లు మెజారిటీ సాధించారు.ఈ క్రమంలో ఆయన సేవలను పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృషికి తీసుకువెళ్లగా ఆయన కులబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సుబ్రమణ్యం గౌడును నియమించారు.

## 26న కలెక్టరేట్ ఎదుట ధర్నా

**చిత్తూరు, నవంబర్ 12 ప్రభాతవార్త:** కలెక్టరేట్ ఎదుట



ఈ నెల 26వ తేదీన జరుగనున్న ధర్నాకు కార్మిక వర్గం భారీ ఎత్తున తరలిరావాలని జిల్లా ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు నాగరాజు పిలుపునిచ్చారు. చిత్తూరు ఎస్టీయు కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని మోడి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గం అనేక ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలు, హక్కులతో పాటు 44 కార్మిక కోడ్‌లను నాలుగు కోడ్‌లుగా కుదించడం దుర్మార్గపు చర్య అని ఆరోపించారు. లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీలకు కట్టబెట్టడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ సమావేశంలో ఐఐటియుసి నాయకులు దాసరి చంద్ర, రమాదేవి, వి.దామోదరం, పి.రఘు, సుగుణ, జయశంకర్, రమణి, సురేష్, ఈశ్వరన్, సుకన్య, బుల్లెమ్మ, వినాయకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 23న సాగునీటి సంఘాలకు ఎన్నికలు

**పాలసముద్రం, నవంబర్ 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని 9 సాగునీటి సంఘాలకు ఈ నెల 23న ఎన్నికలు నిర్వహించడానికి కసరత్తు ప్రారంభించినట్లు తహసిల్దారు అరుణ పేర్కొన్నారు. మండల పరిధి లోని వనదుర్గాపురం 2, పాలసముద్రం 3, వెంగళరాజుకుప్పం 1, శ్రీకావేరిరాజపురం 2, నరసింహాపురం 1 పంచాయతీల పరిధిలోని 9 ఆయుకట్టుదారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నామన్నారు. త్వరలో ఆయుకట్టుదారుల ఓటర్ల జాబితా సంబంధింత గ్రామ సచివాలయాల్లో వుంచడం జరుగుతుందన్నారు.ఎన్నికలకుసంబంధించిఏదైనా అభ్యంతరాలు వుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిశీలిస్తామన్నారు.

## సహకార వారోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్

**చిత్తూరు, నవంబర్ 12 ప్రభాతవార్త:** 71వ సహకార వారోత్సవాలు పురస్కరించుకుని రూపొందించిన గోడపత్రికను కలెక్టర్ సుమిత్‌కుమార్ మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఏపి రాష్ట్ర సహకార యూనియర్ రూపొందించిన ఈ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సహకార డిప్యుటీ రిజిస్ట్రార్ వనజ, ఇతర సహకార అధికారులు హాజరు అయ్యారు.



# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం



## భక్తిశ్రద్ధలతో ఏకాదశి నోములు

**చౌడేపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త** మండలంలోని శైవాలయాల్లో మంగళవారం ఏకాదశి నోములనుభక్తిశ్రద్ధలతోజరుపుకున్నారు.స్థానిక మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో ప్రధానార్చకుడు రాజశేఖర్‌దీక్షితులు కేదారీ నోముల ప్రాముఖ్యతను తెలిపే కథను భక్తులకు వివరించారు. మహిళలు ఆలయంలో దీపారాధన చేసి స్వామివారికి మొక్కులు చెల్లించారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం: ఎమ్మార్పీఎస్

**చౌడేపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త**



ఈనెల 14న మదనపల్లిలో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేస్తూ గోడ పత్రికలను ఆవిష్కరించారు. వర్గీకరణతోనే మాదిగలకు భవిష్యత్తుంటుందని ప్రధాని నరేంద్రమోడీని మెప్పించి, సుప్రీం కోర్టుద్వారా మాదిగ జాతికి విజయానందించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ మదనపల్లికి రానున్నారని, ఆయన్ను సత్కరించుకోవాల్సిన ఆవశ్యకత మనపై వుందన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంపిపి నాయకులు బాజీగం హరిబాబు, ఆంజప్ప, మల్లూరి హరిబాబు, చిట్టిబాబు, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ రహిత సమాజం కోసమే స్క్రీనింగ్ పరీక్షలు

### -14నుంచి ప్రారంభం



**చౌడేపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త** క్యాన్సర్ రహిత సమాజం కోసమే స్క్రీనింగ్ పరీక్షలను ఈ నెల 14నుంచి ప్రారంభించనున్నట్లు వైద్యాధికారి పవన్‌కుమార్ అన్నారు. పంచాయతీ కేంద్రం కాగతిలో ఆయన క్యాన్సర్ వ్యాధి నిర్ధారణా స్క్రీనింగ్ పరీక్షలపై అవగాహన కల్పించారు. మండల వ్యాప్తంగా గల సచివాలయాల పరిధిలోని అందరికీ క్యాన్సర్ పరీక్షలు చేస్తారన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే ఎన్టీఆర్ వైద్యసేవల ద్వారా ఉచితంగా వైద్యమందిస్తారన్నారు. ఆరోగ్యకేంద్రం సిబ్బంది, సచివాలయ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఆదమరిచారా కాలు బెనకడం ఖాయం.?

**పాకాల, నవంబర్ 12, ప్రభాతవార్త**



పాకాల నుంచి ధర్మవరం వెళ్ళే మార్గంలో రైల్వే లెవెల్ క్రాసింగ్ ఎల్ సి నెంబర్ 142,144,145,146 గేట్ల వద్ద దాదాపు నాలుగు నెలల ముందు ట్రాక్ మరమ్మతుల కోసం రోడ్డు తవ్వి కంకర వేసి సిమెంటు దిమ్మలు ట్రాక్ మద్దెలో పేర్చి పూర్తిస్థాయిలో తారు వేయకుండా వదిలేశారు. దీంతో ఇటుగా ప్రయాణించే ఆవులు, గేదలు స్కూల్ పిల్లలు, వయోవృద్ధులు,మహిళలు నడవటానికి ఇబ్బంది పడుతున్నారు. ఇక ఇదే మార్గంలో వెళ్లే 142 గేట్ మలుపు గుండా ప్రయాణించే వాహన దారులు ఆటో, టూవీలర్ వాహనాలలో కుటుంబంతో వెళ్లే స్కూటీ వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. కావున రైల్వేశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ రైల్వే లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద త్వరితగతిన గోతులు పూడ్చమని ఇటుగా ప్రయాణించు ప్రజలు వాహనదారులు రైల్వే ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధికి మినీ గోకులాలు

**సోమల, నవంబర్ 12, ప్రభాతవార్త**



ప్రభుత్వం పాడి పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు రైతులకు మినీ గోకులాలను మంజూరు చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కరణం శ్రీనివాస నాయుడు అన్నారు. ఇదికిపెంట పంచాయతీ చెన్నపట్టం డ్యాం వద్ద రైతు భూమిలో మినీ గోకులానికి మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ మినీ గోకులాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేస్తే రెండో విడత మరిన్ని మంజూరు చేసే అవకాశం ఉందని దీంతో రైతులకు ప్రభుత్వం సాయం చేసినట్లు అవుతుందని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శివయ్య నాయుడు సతీష్ నాయుడు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

### -డిఎస్పీ ప్రభాకర్



**పలమనేరు,నవంబర్ 12,ప్రభాతవార్త:** ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని, పాటించని వారిపై చర్యలు తప్పవని పలమనేరు డిఎస్పీ ప్రభాకర్ ఆటో డ్రైవర్లను హెచ్చరించారు.స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం స్థానిక ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిఎస్పీ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నిబంధనలకు మించి ప్రయాణికులను తరలించడం చట్టరీత్యా నేరమన్నారు.లైసెన్సులు,యూనిఫాం లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ నరసింహరాజు,ఎస్ఐ స్వర్ణతేజ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## అమరా హాస్పిటల్ వారి "సామాజిక స్పృహ"

### చంద్రగిరిలో నేడు ఉచిత వైద్య శిబిరం

**చంద్రగిరి, నవంబర్ 12 ప్రభాతవార్త:** అమరా హాస్పిటల్ వారి సామాజిక స్పృహ నిరుపేదల పాలిట ఆరోగ్యవరప్రదాయని కానున్నది. తిరుపతి, కరకంబాడి వద్ద గల అమరా మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ గౌరినేని, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరినేని సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయి వైద్య సేవలతో ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఆరోగ్య సంరక్షణకై అగ్రశ్రేణి వైద్య బృందంతో అత్యాధునిక మౌళిక వసతులు కలిగిన హాస్పిటల్‌గా వైద్యరంగంలో సుస్థిర స్థానాన్ని కలిగివున్నారు. ఈ నేపథ్యంలో సమాజానికి తమ వంతు సేవలందించేందుకు చంద్రగిరి విశ్రాంత ఉద్యోగుల సహకారంతో ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ ఎదురుగా గల రిటైర్డ్ ఎంప్లాయ్స్ భవనంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించతలపెట్టారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, కార్డియాలజీ సంబంధిత వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు మందులను సైతం ఉచితంగా అందించడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

## ముగిసిన భాగవత సప్తాహ మహోత్సవం



**సత్యవేడు, నవంబరు 12 ప్రభాతవార్త:** శ్రీసిటీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో చేపట్టిన భాగవత సప్తాహ మహోత్సవం మంగళవారం దిగ్విజయంగా ముగిసింది. శ్రీసిటీ శ్రీవాణి సౌజన్యంతో భాగవత భక్తసమాజ సభ్యులు ఈ నెల 6న ఆలయ ఆవరణలో భాగవత సప్తాహ మహోత్సవం ప్రారంభించారు. బయపు రెడ్డి, ఎస్.రామసుబ్బారెడ్డి నేతృత్వంలో 12 మంది బృంద సభ్యులు వారం రోజుల పాటు ఉదయం 6 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు భక్తిశ్రద్ధలతో 12 స్కంధాలతో కూడిన 335 అధ్యాయాలు, 18 వేల భాగవత శ్లోకాలను పఠనం గావించి, మంగళవారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలతో కార్యక్రమం పూర్తి చేశారు. శ్రీసిటీప్రతినిధులు మధురెడ్డి, పీబీఎస్ శాస్త్రి, పల్లేటి బాలాజీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**నగరి, నవంబరు 12 ప్రభాతవార్త:**

మున్సిపల్ పరిధి ఏకాంబరకుప్పం రైల్వేస్టేషన్ సమీపం 96/28-30 పోస్టులవద్ద దిగువ ట్రాక్ మార్గంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు ప్రమాదంలో మృతి చెందినట్టు రైల్వే ఎస్ఐ రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... మృతునికి 35 సంవత్సరాలు వయసు ఉంటుందని, సన్న గీతల డిజైన్ లైట్ పింక్ ఆఫ్ షర్టు, బ్లూ వైట్ గళ్ళ లుంగి ధరించి ఉన్నారని, గొంతు వద్ద నల్లటి పుట్టు మచ్చ కలిగి ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. వ్యక్తి సమాచారం తెలిసిన 9963126343 నెంబరుకు సంప్రదించాలన్నారు.

## తిరుచానూరులో విద్యుత్ అంతరాయం

తిరుచానూరు, నవంబర్ 12, ప్రభారవార్త:తిరుపతి గ్రామీణ మండలం తిరుచానూరు గ్రామంలో పలు ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని ఆ ప్రాంత ఏఈ యల్.మురళి తెలియజేసారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ రానున్న పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గ్రామంలో పలు ప్రాంతంలో విద్యుత్ లైన్, ట్రాన్స్‌ఫార్మ్ సరిచూడట, అంతరాయం కలిగే చెట్ల కొమ్మలను నరికే కార్యక్రమం బుధవారం ఉదయం చేపట్టనున్నారని తెలిపారు. ఏఈ సమాచారం

## డీపీవో ఆకస్మిక తనిఖీ

**రేణిగుంట, నవంబరు 12 ప్రభాతవార్త:**

రేణిగుంట పంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలాదేవి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈవోపీఆర్‌డీ ప్రభు, పంచాయతీ సర్పంచ్ నాగేషం, కార్యదర్శి మణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌లతో పారిశుధ్యం ఆరా తీశారు. పారిశుధ్య సమస్యలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. మరోసారి పారిశుధ్యంపై అశ్రద్ధ చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీ పారిశుధ్యం కార్మికులు రాలేదని, ట్రాక్టర్ డ్రైవర్లు సెలవు పెట్టారని చెప్పడం పంచాయతీ అధికారులకు సరికాదని హెచ్చరించినట్లు ఆమె ప్రభాతవార్త ప్రతినిధికి తెలిపారు.

## అకౌంటింగ్ రంగంలో అపార ఉద్యోగావకాశాలు

**పుత్తూరు, నవంబరు 12 ప్రభాతవార్త :**



వ్యాపారంలో పునరావృతమయ్యే మానవ లోపాలను నివారించడానికి అకౌంట్స్ చాలా ముఖ్యమని వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎ.దేవకి అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ పారదర్శకత, ఉత్పాదకత పెంచేందుకు అకౌంట్స్ అవసరమన్నారు. విద్యార్థులు అకౌంటింగ్‌లో పట్టు సాధిస్తే అపారమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ అకౌంటింగ్ అభివృద్ధి చెందుతున్న రంగమని, ఆర్థిక నిర్వహణలో విజయం సాధించేందుకు తోడ్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు పెట్టి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వి.వాసవి, డాక్టర్ జి.తిరుమలయ్య, డాక్టర్ జి.గంగయ్య, డాక్టర్ కె.శ్రీనివాసులు, లక్ష్మీబాయి, జ్యోతి, నాగరజ్ తదితర విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాకాలం పశువుల పట్ల జాగ్రత్త వహించండి - డాక్టర్ శ్రీనివాసులు

**రేణిగుంట, నవంబరు 12 ప్రభాతవార్త:**



వర్ష, సీతాకాలంలో పశువులకు రోగాలు సోకకుండా పాడి రైతులు జాగ్రత్త వహించాలని రాస్ కృషివిజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డా. శ్రీనివాసులు అన్నారు. రేణిగుంట మండలం చైతన్యపురంలో మంగళవారం రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత పశు మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని శ్రీనివాసులు ప్రారంభించారు. గ్రామ పరిసర ప్రాంతాలకు చెందిన పాడి రైతులు తమ పశువులను శిబిరానికి తీసుకొచ్చారు. రేణిగుంట ఏరియా పశు వైద్యులు స్రవంతి, రాస్ కృషి విజ్ఞాన కేంద్రం పశు వైద్యులు అనూష, వైద్య బృందం శిబిరానికి తీసుకొచ్చిన ఆవులు, గేదెలు(ఎనుములు) తదితర జీవాలు వాటి దూడలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేష్, గిరి ప్రసాద్, అన్నగలన్, ఇందుమతి, శంకరయ్య, స్వాతి,నాగమణి, జ్యోతి, ట్రస్టీలు, క్లస్టర్ లీడర్లు, గోపాలమిత్రలు, పాడి రైతులు పాల్గొన్నారు.

## నగరి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### - ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్.నాగరాజు



**నగరి, నవంబరు 12 ప్రభాతవార్త:** నగరి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కి ఏఐటీయూసీ నాయకత్వంలో వినతి సమర్పించారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్.నాగరాజు మాటాడుతూ నగరి మున్సిపల్ పారిశుధ్యం విభాగంలో పని చేస్తున్న కార్మికులకు ఇప్పటి వరకు కూడా ప్రభుత్వం ప్రకటించిన సంక్రాంతి కానుక వెయ్యి రూపాయలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. అలాగే కార్మికులకు యూనిఫారం, గుర్తింపు కార్డు, సోపులు, చెప్పులు, నూనె, రైన్ కోటు, మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు. నగరి పట్టణంలో ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతూ తమ ఆరోగ్యాన్ని క్షీణింప చేసుకుంటున్న పారిశుధ్య కార్మికులకు సకాలంలో పని ముట్లు ఇవ్వాలని, రాయితీలు ఇవ్వకపోవడం సరైనది కాదన్నారు. చిత్తూరు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో పారిశుధ్య కార్మికులకు యూనిఫారం, సోపులు, చెప్పులు, నూనె, గ్లౌజు, రైన్ కోటు గుర్తింపు కార్డు ఇస్తున్నప్పటికీ పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేస్తున్న నగరి మున్సిపాలిటీలో మాత్రం ఎందుకు ఇవ్వడం లేదని అధికారులను ప్రశ్నించారు. పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. లేని పక్షంలో డిసెంబరు 5 నుంచి నగరి మున్సిపాలిటీ కార్యాలయం ముందు దీక్ష చేపట్టవలసి వస్తుందని తెలిపారు.ఏఐటీయూసీనాయకులు వి.విలన్, షబీర్ బాషా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలి

**పుత్తూరురూరల్, నవంబరు 12 ప్రభాతవార్త:**



పుత్తూరులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి హిందీ నూతన పాఠ్యపుస్తకాలపై హిందీ బోధించు ఉపాధ్యాయుల వృత్యంత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్.కుమార్ పాల్గొని మాట్లా డుతూ నూతన పాఠ్యపుస్తకంలోని కఠిన అంశాలను విద్యార్థులకు సులువుగా బోధించు గురించి, ప్రశ్నా పత్రంలో వచ్చిన మార్పులను వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక దాడి

**రేణిగుంట, నవంబరు 12 ప్రభాతవార్త:**

ఎక్సైజ్ అధికారులకు అందిన రహస్య సమాచార మేరకు మంగళవారం సీఐ నరసానాయుడు, ఎస్ఐలు కవీశ్వర నాయుడు, అంజలి ప్రసన్న తమ సిబ్బందితో రేణిగుంట మండలం జాతీయ రహదారి గుత్తివారిపల్లె క్రాస్ వద్ద బెల్ట్‌షాపులో మద్యం బాటిళ్లు అమ్మడానికి ఓ వృద్ధురాలు తీసుకెళుతుండగా అదుపులో తీసుకున్నారు. పట్టుబడిన వృద్ధురాలు ఆర్.మల్లవరం గ్రామం ఆర్‌పీ అగ్రహారంకు చెందిన మునిరత్నమ్మ(58)గా ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఆమె వద్ద 12 నైన్‌సీహార్స్ సెలెక్ట్ విస్కీ క్వార్టర్ బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ఆమెపై ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేసి కోర్టుకు పంపారు.

## చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మంజువాణి

**కేవీబీ పురం, నవంబరు 12 ప్రభాతవార్త:** కేవీబీపురం మండలం కళత్తూరు గ్రామ నివాసి ఉపాధ్యాయురాలు మంజువాణి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నిక కావడంతో సోమవారం విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు మంజువాణి అందుకుంది. మంజువాణి ప్రస్తుతం కేవీబీపురం మండలం కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా ఈ విధులు నిర్వహిస్తున్నారు.

## కార్తీకమాసంలో ఆకట్టుకుంటున్న నృత్యప్రదర్శనలు

శ్రీకాళహస్తి, నవంబర్ 12 ప్రభాతవార్త




కార్తీకమాసం సందర్భంగా స్థానిక పట్టణంలోని శ్రీచైతన్య-3 పాఠశాలలో చదువుతున్న కానిస్టేబుల్ జె.హేమాద్రి కుమార్తె జె.జోషిత సాయి ఆలయంలో ఏర్పాటు చేసిన వేదికపై నృత్యప్రదర్శనఅద్భుత ప్రదర్శన నిర్వహించింది. చిన్నారి జోషిత సాయి హరహర శంభో, శంభోబ శంకర, అఖిలాండేశ్వరి, సాదో జంగమ ఆదే దేవుడా, భావములోన భావ్యముందదా అన్న కీర్తనలకు ఎంతో చక్కగా నృత్యం చేస్తూ సోమవారం కార్తీక మాసోత్సవం సందర్భంగా దీపాలు వెలిగించిన భక్తులను ఎంతో అలరించింది. దీంతో చిన్నారికి దేవస్థానం తరపున శేషవస్త్రంతో సత్కరించి జ్ఞాపికను అందించడంతో పాటు ప్రశంసాపత్రాన్ని అందించారు. చిన్నారి నృత్యప్రదర్శన గురువు లావణ్య వద్ద శిక్షణ పొందుతోంది. ఈసందర్భంగా పలువురు చిన్నారిని అభినందించారు.

## సాఫ్ట్‌టెన్నిస్ పోటీల్లో ఎంజిఎం విద్యార్థుల ప్రతిభ

తొట్టంబేడు, నవంబర్ 12 ప్రభాతవార్త



68వ ఏపి ఎస్‌జిఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో శ్రీకాళహస్తి ఎంజిఎం స్కూల్ విద్యార్థి ఎస్.కె.ఉమర్ అక్మల్ అండర్ -14 టెన్నిస్ విభాగంలో విజేతగా నిలిచి ప్రశంసాపత్రంతో పాటు నగదు బహుమతిని అందుకున్నాడు. ఎస్‌కె.ఉమర్ అక్మల్‌ను ఎంజిఎం గ్రూప్‌డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య అభినం దించారు.ఐశ్వర్య మాట్లాడుతూ ఎంజిఎం విద్యా సంస్థల్లో విద్యార్థినీ విద్యార్థులకు క్రీడలకు ప్రాము ఖ్యత ఇస్తుందని అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లల యొక్క ఆశయాలను అర్థం చేసుకుని ఆదిశగా వారిని తీసుకెళ్ళే విధంగా ప్రోత్స హించాలన్నారు. కార్యక్రమంలో ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్, విద్యార్థి తండ్రి తహశీల్దార్ పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమానికి రూ.7.557కోట్లు కేటాయించడం హర్షణీయం

తొట్టంబేడు, నవంబర్ 12 ప్రభాతవార్త



ఎన్డీయే ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో ఎస్టీల ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి గిరిజన సంక్షేమానికి రూ.7.557కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శ్రీకాళహస్తిలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఎస్టీ సెల్ తిరుపతి జిల్లా పార్లమెంటు అధ్యక్షుడు సుబ్బయ్య పార్టీ శ్రేణులు, గిరిజనులతో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎస్టి సెల్ జిల్లా పార్లమెంటు అధ్యక్షుడు సుబ్బయ్య మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధినేత సిఎం నారాచంద్రబాబునాయుడు ఈఏడాది ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎస్టీల ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి గిరిజన సంక్షేమానికి నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు. గిరిజనుల అభ్యున్నతికైప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రికి తిరుపతి జిల్లా గిరిజనుల తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉత్తుత్తి రాష్ట్ర ఉపాధ్యాయఅవార్డులు..ఏపిటిఎఫ్

.శ్రీకాళహస్తి, నవంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రకటించి ఉత్తి చేతులతో తిరుగు ప్రయాణం రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన 175మంది ఉపాధ్యాయులను గుర్తించి అవార్డులు ప్రకటన చేసి విజయవాడకు ఆహ్వానించి చివరకు 7గురు ఉపాధ్యాయులకు గుమస్తా తప్పిదాల వల్ల అవార్డుల ప్రకటన జరిగిందని తాఇరిగి వారిని వారి స్వస్థలాలకు వెళ్ళాలని నచ్చచెప్పడం విద్యాశాఖ ఉపాధ్యాయులను అవమానించినట్లుగా ఏపిటిఎఫ్ తిరుపతి జిల్లాశాఖ భావిస్తోంది. తిరుపతి జిల్లాలో 9మందికి అవార్డు ప్రకటించగా ఒకరికి మాత్రమే అవార్డులు లేనట్లుగా తెలియజేయడం బాధాకరం అన్నారు. సంతోషంతో ఉపాధ్యాయుడు వారి కుటుంబసభ్యులు విజయవాడకు వెళ్ళి చివరకు అవార్డు లేదనడంలో ఆవేదనకు గురయ్యారు. మరొకసారి ఇలాంటి విషయాల పట్ల విద్యాశాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపిటిఎఫ్ తిరుపతి జిల్లా విద్యాశాఖ జిల్లా అధ్యక్షుడు బి.మురళీకృష్ణ,ప్రధాన కార్యదర్శి బి.బాలసుబ్రమణ్యంలు కోరారు.

## రాస్ ఆధ్వర్యంలో వైభవోపేతంగా కార్తీక దీపోత్సవం

తొట్టంబేడు, నవంబర్ 12 ప్రభాతవార్త



రాష్ట్రీయ సేవాసమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.వెంకటరత్నం ఆదేశాను సారం పొదుపు సంఘాల సంచాలకులు వి.నాగరాజు సూచనలు సలహాల మేరకు పెద్దకన్నలి గ్రామ శివాలయంలో రాస్ మహిళా పొదుపు సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కార్తీక మహోత్స వ దీపోత్స వాన్ని నిర్వహించారు. కార్తీక మాసం రెండో సోమవారాన్ని పురస్కరించుకుని మంగళవారం సాయంకాలం రాస్ మహిళా పొదుపు సంఘాల సభ్యుల నడుమ పురోహితులుమనోహర్‌శర్మ బృందంచే ప్రత్యేక పూజా మంత్రాలతో అత్యంత భక్తిపారవశ్యంతో ఉపవాసం తోటి అందరూ పిండి దీపాలను ఆలయంలో వెలిగించి తమ భక్తిని ముక్తిని, శివనామస్మరణలతో చాటుకోవడం గ్రామస్తుల ద్వారా వేసిన కోలాటాలు భక్తులను చాటా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు పూజల అనంతరం అన్ని రకాల ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు రాస్ మహిళా సంఘ సభ్యులు సిబ్బంద్ది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరిమృతి, మరొకరికి గాయాలు

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 12, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు పాలైన సంఘటన తిరుపతి చెర్లోపల్లి రోడ్డులో ప్రైవేటు హాస్పిటల్ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. తిరుపతి రూరల్ ఎస్ఐ టి. చిన్నగోవిందు తెలిపిన వివరాలు మేరకు చిత్తూరు జిల్లా ఐరాల మండలం నెల్లిమంద గ్రామానికి చెందిన ఎస్. మధు మేస్త్రీ పని చేస్తున్నాడు. అతనికి పెళ్లైయి భార్య గాయత్రి, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అతని భార్య గాయత్రి తిరుపతి మెటర్నటి హాస్పిటల్ నందు సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తుంది. వారికి పని నిమిత్తం జీవకోనలో కాపురం ఉంటున్నారు. వారికి ఇద్దరికి నెల క్రితం మనస్పర్ధల వల్ల మధు వాళ్ళ సొంత గ్రామానికి వెళ్లాడు. మంగళవారం ఉదయం మధు హాస్పిటల్ వద్దకి వచ్చి భార్య గాయత్రి మోటార్ బైక్‌లో ఎక్కించుకొని ఐరాల మండలం నెల్లిమందకు వెళ్తుండగా అతను భార్య మీద కోపంతో టూ వీలర్‌ను వేగంగా నడుపుతూ తిరుపతి చెర్లోపల్లి రోడ్డులో ప్రైవేటు హాస్పిటల్ సమీపంలో అక్కడ రోడ్డుపై నిర్లక్ష్యంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా రోడ్డు పై పార్క్ చేసిన పాలవ్యాన్‌ను గుద్దడంతో రక్తగాయాలతో ఉదయం 7.30 గంటల ప్రాంతంలో అక్కడికక్కడే మృతి చెందాడు. అతని భార్యకు దబ్బలు తగలటంతో రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. మధు చెల్లెలు మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిర్లక్ష్యంగా పార్క్ చేసిన పాల వ్యాన్ యొక్క డ్రైవర్ బాల రంగడుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిరుపతి రూరల్ ఎస్ఐ టి. చిన్న గోవిందు తెలిపారు.

## భూ సరిహద్దులు మార్చి...మా ప్లాట్స్ అక్రమిస్తున్నారు..

-న్యాయం చేయాలని తిరుపతి ఆర్డీఓకు బాధితులు మొర?

-రెవెన్యూ రికార్డు మేరకు.. సర్వే ఆధారంగా న్యాయం చేయండి

-తిరుపతి ఆర్డీఓకు మొర పెట్టుకున్న ప్లాట్స్ యజమానులు



తిరుపతిరూరల్,నవంబర్12 ప్రభాతవార్త:

రెవెన్యూ రికార్డు మేరకు మండల సర్వేయర్ ఆధ్వర్యంలో సర్వే చేసి...ఫలానా సర్వే నెంబర్ ఇది అని ప్రస్ఫుటంగా కనబరిచిన.... నాభూమి ఇదే అని భీష్మించుకుని... భూ బాధితులను, రెవెన్యూ, పోలీసు అధికారులను ముప్పుతిప్పలపెడుతున్న సంఘటన తిరుపతిరూరల్లో చోటు చేసుకుంది. మంగళవారం పాతకాల్వకు చెందిన రామచంద్రారెడ్డి అనే వ్యక్తి భూ బాధితుల పక్షాన తిరుపతి ఆర్డీఓను కలిసి వినతిపత్రం అందజేసారు. ఇటీవల రూరల్ సి.ఐ. సమక్షంలో మండల సర్వేయర్ సర్వే చేసారని, మండల సర్వేయర్ రిపోర్టు ఆధారంగా న్యాయం చేయాలని కోరారు. పేరూరు గ్రామ లెక్కదాఖల సర్వే నెంబర్ 197/2లో నా పూర్వికుల ద్వారా 99 సెంట్లు తనకు సంక్రమించిందని, సామిరెడ్డి కుమార్తె షణ్ముగమ్మ ఇతరులకు విక్రయించిన భూ సర్వే నెంబర్ 197/1లో 99సెంట్లు ఉందని తెలిపారు. సర్వేనెంబర్ 197/1లో ఉన్న 99సెంట్ల భూమిలో బి.కల్పన అనే మహిళ 50 సెంట్ల భూమిని 2011లో కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆమె కొనుగోలు చేసిన భూమి దస్తావేజులలో తప్పుడు షెడ్యూల్‌ను భూ సరిహద్దులుగా వ్రాసుకుందని తెలిపారు. 2016 సంవత్సరంలో డి.కల్పన సమక్షంలోనే సర్వే చేయడం జరిగిందని, ఆమె కొనుగోలు చేసిన భూమి, ఆమె ఆక్రమించిన భూమికి ఉత్తర దిశగా ఉన్నట్లు రెవెన్యూ అధికారులు అప్పుడే తెల్చి చెప్పారని తెలిపారు. రెవెన్యూ రికార్డు మేరకు సర్వే చేసి, మేము కొనుగోలు చేసిన ఇండ్ల ప్లాట్స్‌ను తమకు ఇప్పించాలని ఇండ్ల ప్లాట్స్ యజమానులు కోరుతున్నారు. ఈ మేరకు మంగళవారం తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్ కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు చేసిన ఇండ్ల ప్లాట్స్ యజమానులు పాల్గొన్నారు.

## బూచివానత్తంలో సిమెంటు రోడ్డుకు మోక్షం

విజయపురం, నవంబరు 12 ప్రభాతవార్త:



మండలంలోని బూచివానత్తం సిమెంటు రోడ్డుకు మోక్షం లభించింది. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల్లో భాగంగా ప్రభుత్వం రూ.5.5 లక్షలు మంజూరు చేయడంతో మంగళవారం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. గ్రామంలో నాడర్ ఇంటి నుంచి అంకమ్మ కాలనీ సిమెంటు వరకు రోడ్డును ఏర్పాటు చేశామని పంచాయతీ కార్యదర్శి సంపూర్ణ తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెంచయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయం హుండీ లెక్కింపు

తిరుపతి,నవంబర్ 12ప్రభాతవార్త:



తిరుపతినగరంలోని కొంకావీధిలో ఉన్న ద్వారకామాయి శ్రీషిర్డీసాయిబాబ ఆలయంలో మంగళవారం సాయిబాబా సేవా సమాజ్ భక్తులు హుండీ లెక్కింపు జరిగింది. భక్తులు ప్రతిరోజూ గాక గురువారం అధికసంఖ్యలో సాయిబాబా ఆలయం సందర్శించి బాబాను దర్శించుకుని కానుకలు సమర్పించుకుంటున్నారు. ఈ హుండీ లెక్కింపులో 4,27,660 రూపాయలు నగదు చేకూరింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహకులు మబ్బుదేవనారాయణరెడ్డి, కుడితి సుబ్రమణ్యం, లాలకృష్ణ, మర్దం శివ, దుర్గం శ్రీనివాస్, హరి,బాలు, శ్రీను, ప్రభాకర్, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అపార్ ఐడి,అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్‌పై కార్యశాల

తిరుపతి విద్య,నవంబర్ 12,ప్రభాతవార్త:




శ్రీ వెంకటేశ్వర వర్సిటీ లో రాష్ట్ర ఉన్నత విద్య కౌన్సిల్,కేంద్ర ఎలక్ట్రానిక్ మరియు సమాచార శాఖ మంత్రిత్వ శాఖ యొక్క డిజిటల్ ఇండియా కార్పొరేషన్ లోని ఎన్‌ఏడి డిజి లాకర్ సంయుక్తంగా అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్,అపార్ ఐడి సృష్టి నిర్వహణ పై ఒక్క రోజు కార్యశాల నూ వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు ప్రరంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం అకాడమీ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ నందు ప్రతి విద్యార్థికి అపార్ ఐడిని సృష్టించాలని అన్నారు.ఇందులో విద్యార్థుల సాధించిన క్రెడిట్స్,మార్కుల జాబితా,డిగ్రీ పట్టాలు డిజిటల్ రూపంలో విద్య సంస్థలు ద్వారా నిల్వ ఉంచాల అన్నారు.ఇందు కొరకు విద్యార్థులు ఆధార్ కార్డు ద్వారా వారి ఐడిని సృష్టించాలన్నారు.ఈ కార్యక్రమంలో మరో అతిథి డిజిటల్ ఇండియా జాతీయ కో ఆర్డినేటర్ గౌరవ కరే మాట్లాడుతూ ప్రతి వర్సిటీ దీనిని బాధ్యతగా నిర్వహించాలన్నారు.డిజిటల్ ఇండియా కార్పొరేషన్ జోనల్ కో ఆర్డినేటర్ రవి పాండే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అపార్ ఐడి నీ వారి యొక్క ఆధార్ కార్డు ఉపయోగించి ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో వర్సిటీ సిడిసి డీన్ ఆచార్య ఎన్ సి రాయుడు,ఆచార్య అఖిల స్వతంత్ర,డాక్టర్ అరుణ జ్యోతి,రాయలసీమ పరిధిలోని వివిధ వర్సిటీల,ప్రధాన కళాశాలల కంట్రోలర్స్ ఆఫ్ ఎగ్జామినేషన్,అడిషనల్ కంట్రోలర్స్ ఆఫ్ ఎగ్జామినేషన్ బాధ్యతలలో ఉన్న అధ్యాపకులు, అధ్యా పకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి మండల పూజల్లో శ్రీవాణి

శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 12 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు కార్యక్రమాలకు మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి, ఆయన కుమార్తె పవిత్రారెడ్డి, ఆయన సతీమణి బియ్యపు వాణిలు హాజరై జనాలతో సన్నిహితమౌ తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం ఏర్పేడు మండలం చెల్లూరు గ్రామంలో ప్రజలు ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి మండల పూజలకు బియ్యపు శ్రీవాణి హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఆమెకు గ్రామానికి చెందిన వైకాపా మద్దతు దారులు, అభిమానులు, అయ్యప్పభక్తులు జ్ఞాన ప్రకాష్,మధు, దేవ,దినేష్,వేణు, శ్రీనుయాదవ్, గాలి గుణశేఖర్‌నాయుడు, పెంచలయ్య, సాయి తదితరులు స్వాగతం పలికారు. అయ్యప్పకు ఊయల సేవను నిర్వహించారు.

## 15న ఊంజల్‌సేవ:

శ్రీకాళహస్తి,నవంబర్ 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామిఅమ్మవార్ల ఊంజల్‌సేవను నిర్వహిస్తున్నట్లు ఇఓ బాపిరెడ్డి ఓప్రకటనలో తెలిపారు. ప్రతినెలా పౌర్ణమిరోజున స్వామిఅమ్మవార్లను ఆలయంలోని అలంకార మండపంలో సర్వాంగ సుందరంగా అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం వెలుపల ఉన్న 16కాళ్ళ మండపంలో ఉంచి అంగరంగవైభవంగా ఊంజల్ సేవను నిర్వహించారు. భక్తులు ఈనెల 15న విచ్చేసి ఊంజల్‌సేవను విజయవంతం చేయాలని కోరారు.

## రగ్బీ పోటీల్లో వెల్లం పాడు విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 12 ప్రభాతవార్త



ఇటీవల సత్యవేడులో జరిగిన ఎస్‌జిఎఫ్ రగ్బీ పోటీల్లో శ్రీకాళహస్తి మండలం వెల్లంపాడుకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటారు.ఇక్కడ రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులను ఎంపిక కావటం పట్ల పాఠశాల అధ్యాపకులు హర్షం ప్రకటిస్తూ సత్కరించారు. జిల్లా స్థాయి పోటీల్లో వెల్లంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 14సంవత్సరాల లోపు విద్యార్థులు ఎం.విష్ణు, వి.చాముండేశ్వరి 17 సంవత్సరాల లోపు పోటీల విభాగంలోకు. సుబ్రమణ్యం,కె.దివ్యలు ఎంపికయ్యారు. వీరు రాష్ట్ర స్థాయి పోటీలను కమలాపురంలో నిర్వహించగా చాముండేశ్వరి తమ ప్రతిభను చూపి రాష్ట్రజట్టుకు ఎంపికైంది. వీరు జాతీయ స్థాయిలో డిసెంబర్‌లో జరిగే పోటీలకు హాజరు కానున్నారు. వీరికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.వీరిని ప్రధానోపాధ్యా యురాలు మునిరేణుక, ఉపాధ్యాయులు చంద్రయ్య, జనార్ధన్,సరిత,సుబ్రమణ్యం, కామేశ్వరి, సుధా భాయ్,బ్రమరాంబలసారథ్యంలో సత్కరించారు.

## లక్కమనేని జన్మదినం పేదలకు అన్నదానం

శ్రీకాళహస్తి,నవంబర్ 12 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి వెలమపాళెంకు చెందిన లక్కమ నేని మధుబాబు జన్మదినం సందర్భంగా మంగళవారం ఆయన అభిమానులు పేదలకు అన్నదానం జరిపారు. మాజీ మంత్రి కను మూరి బాపిరాజుకు అత్యంత సన్నిహితుడుగా మెలిగిన లక్కమనేని మధుబాబు ప్రస్తుతం తెలుగుదేశం మద్దతుదారుడుగా ఉన్నారు. ఆయన జన్మదినసందర్భంగా పలువురు ఆయనకు దుశ్శాలువలు కప్పి సత్కరించారు. తరువాత జయరామారావువీధిలో అన్నదానం ఏర్పాటు చేసారు. కార్యక్రమాల్లో టిడిపి నాయకులు కన్నలి ప్రతాప్‌రెడ్డి,కన్నలి ప్రవీణ్‌రెడ్డి, జడ్పిటిసి కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మాజీ జడ్పిటిసి వెంకటాచలం, మాజీకౌన్సిలర్ రవీంద్రబాబు, ఉన్నం ప్రసాద్,నవీన్, వంశీ,సోము, భార్గవ్,దశరథ తదితరులు పాల్గొన్నారు.

## తాగుబోతుల వీరంగం

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 12, ప్రభాతవార్త

స్థానిక సంధ్య థియేటర్ వద్ద తాగుబోతులు వీరంగం సృష్టించడంతో ఎస్ఐ బాలకృష్ణ యాదవ్ వెంటనే స్పందించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రతి నిత్యం సంధ్య థియేటర్ వద్ద మందుబాబులు స్థానికులను, యాత్రికులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానికులు వాపోయారు. దీంతో సమాచారం అందుకున్న ఎస్ఐ బాలకృష్ణ యాదవ్ హుటాహుటిన అక్కడికి చేరుకుని వారిని కట్టడి చేసారు. సమాచారం అందుకుని వెంటనే వచ్చి మందుబాబులపై చర్యలు తీసుకున్నందుకు స్థానికులు ఎస్ఐకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఏదీ మీరు చెప్పిన అభివృద్ధి..?

పుంగనూరు రూరల్,నవంబరు 12 ప్రభాతవార్త



మండల వైకాపా నాయకులు మాటలకే సరిపోతున్నారని,మండలంలో అభివృద్ధిపనులు ప్రారంభిస్తామని సర్వసభ్యసమావేశంలో చెప్పి పదిరోజులు దాటుతున్నా, ఇంత వరకు ఒక్క పనికూడా ముందుకు సాగలేదని దేశం మండల అధ్యక్షుడు మాధవరెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం పార్టీనాయకుడు సివి రెడ్డి సారథ్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి నిర్వహించేందుకు తాము వెడితే గ్రామాలలో రెచ్చగొట్టి వైకాపా నాయకులు అడ్డుకునే ప్రయత్నాలు చేశారన్నారు. మండలంలో అనేక గ్రామాలలో సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అధికారులు వెంటనే అభివృద్ధిపనులు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల కోసం ఏర్పాటు చేసిన ప్రాంగణాన్ని కూడా వదలి పెట్టలేదు

పరిశీలించిన బృందమ్మ

శ్రీకాళహస్తి,నవంబర్ 12 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మహిళల, మహిళా సంఘాల కార్యక్రమాలని ర్వహణకు 1999లో అప్పటి ధ్వాక్రాశాఖ మంత్రి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృ ష్ణారెడ్డి రూపొందించిన 'బసవ తారక మహిళా ప్రాంగణం'ను కూడా గత ప్రభుత్వ, పాలకులు వదలిపెట్ట లేదని బొజ్జల బృందమ్మ ధ్వజమెత్తారు. ఆమె నాడు శంకుస్థాపన చేసిన మహిళా ప్రాంగణ స్థలాన్ని పరిశీలించారు.పట్టణ నడిబొడ్డులో మహిళలు,మహిళాసంఘాల కార్యక్రమాల నిర్వహణ,కార్యక్రమాలు పార్టీ సమావేశాలకు సంబందించి సరైన వేదిక లేనందువల్ల 1999లో మొదటి సారి ధ్వాక్రా,సాంకేతిక శాఖ మంత్రిగా నియమించబడిన బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అప్పటి జిల్లా కలెక్టర్ కృష్ణయ్యలు ఇక్కడ మహిళా ప్రాంగణంను ఏర్పాటు చేయాలని ఇందుకు సంబంధించి శంకుస్థాపనతో పాటు నిధులు కూడా కేటాయించారు. అయితే స్థానిక నాయకులు చొరవ లేకపోవటంతో ఈ భవన నిర్మాణం అమలు జరగలేదు.తరువాత వచ్చిన నాయకులు పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో వైకాపాలో చేరిన ఓ నాయకుడు కొంతస్థలంలో భవనం నిర్మించి అమ్ముకున్నట్లు సమాచారం, ఇక్కడ నాడు వేసిన పునాది రాయి కూడా ధ్వంసం చేసారు. దాంతో ఆనవాలు కోల్పోయింది.ఈ స్థలాన్ని కూడా కొందరు తెలుగుదేశం నుంచి వైకాపాలోకి జంప్ అయిన మహిళలు తమకు ధారాదత్తం చేయాలని నాయకుని కోరారు. అప్పటిలో కూడాఆక్రమణలకుసంబందించి తెలుగుదేశం మహిళలు మేల్కొన్నారు. దాంతో ప్రయత్నం అడ్డుకట్ట పడింది. సోమవారం బొజ్జల బృందమ్మ పార్టీమహిళలతో కలసి ఆమె ఈ స్థలాన్ని పరిశీలించారు. ఇక్కడ వేసిన శిలాఫలకం మాయం.ప్రాంగణమంతా పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలతో నిండి ఉంది.ఈ మేరకు ఆమె వెంటనే రెవెన్యూ అధికారులను సర్వేకు ఆదేశించారు.

# తిరుపతి డివిజన్

## ఇంటర్ -కాలేజ్ టోర్నమెంట్ 2024 లో

ప్రతిభ చాటిన గేట్ కళాశాల విద్యార్థులు



తిరుపతి విద్య,నవంబర్ 12,ప్రభాతవార్త:

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన 2024 ఇంటర్ -కాలేజ్ టోర్నమెంట్లో గేట్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభతో కళాశాల పేరు నిలబెట్టారు.గేట్ కళాశాల విద్యార్థిని సాహితీ రాజ్ మహిళల సింగిల్స్ టెన్నిస్ విభాగంలో విజేతగా నిలిచి తన నైపుణ్యాన్ని,పట్టుదలను ప్రదర్శించింది.అదే విధంగా,సాహితీ రాజ్, హర్షిత జట్టు కట్టిన మహిళలు డబుల్ టెన్నిస్ విభాగంలో కూడా ప్రథమ స్థానం సాధించి గేట్ కళాశాలకు మంచి పేరు తీసుకవచ్చారు.విద్యార్థులను శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతి నాయుడు,కళాశాలకరస్పాండెంట్‌డాక్టర్‌తమ్మినేనివెంకటేశ్వర్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రణీత్ అభినందించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలి : ఎస్ఐ రాజశేఖర్

నారాయణవనం, నవంబర్ 12 ప్రభాతవార్త :



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మండల కేంద్రంలోని నారాయణవనం బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల విద్యార్థుల తల్లితండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అలాంటి పట్ల జాగ్రత్తగా వుండాలన్నారు. అనంతరం విద్యార్థులకు అందించి మద్యాహ్నంభోజనం రుచి చేశారు. పిల్లలు బాగా చదువుకోవాలని కోరారు.

## స్టాక్ మార్కెట్ పెట్టుబడులపై అవగాహన కోర్స్

తిరుపతి విద్య,నవంబర్ 12,ప్రభాతవార్త:

శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల బీకాం విద్యార్థినిలు స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పై అవగాహన కోర్సును విజయవంతంగా పూర్తి చేశారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ తెలియజేశారు.స్టాక్ మార్కెట్లో పెట్టుబడులకు ఉండే నియమ నిబంధనలు వివరించే ఈ కోర్సులో శిక్షణ తీసుకోవడం వలన విద్యార్థినిలు భవిష్యత్తులో ధనం సంపాధించే మార్గాలను తెలుసుకుంటారన్నారు.మ్యూచువల్ ఫండ్స్ లోని పొదుపు ఆవశ్యకతల గురించి అవగాహన పొందారన్నారు.నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీ మార్కెట్ వారు అందించిన ప్రశంసా పత్రం ఆర్థిక శాఖలలో విద్యార్థినులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు.ఈ సంస్థ వ్యవస్థాపకులు కే భాస్కర్,శిక్షకులు పి బ్రహ్మణులు బెంగళూరు నుండి 15 రోజులపాటు అంతర్జాల వేదిక ద్వారా ఈ శిక్షణను పూర్తి చేశారన్నారు.కళాశాల నైపుణ్య శిక్షణ అధికారిణి డాక్టర్ కె పి పద్మజ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహణ జరిగిందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## రాష్ట్ర అగ్రికల్చర్ చైర్మన్‌ని కలిసిన జిల్లా రైతు అధ్యక్షుడు

కేవీబి పురం, నవంబరు 12 ప్రభాతవార్త:

రాష్ట్ర అగ్రికల్చర్ చైర్మన్‌గా నియమితులైన శ్రీనివాసులురెడ్డిని తిరుపతి పార్లమెంట్ రైతు విభాగ అధ్యక్షుడు కనపర్తి గోపినాథ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గోపినాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రైతుల సమస్యలపై ఆలు పెరగని పోరాటం చేసిన ధీరుడు శ్రీనివాసులురెడ్డి అని కొనియాడారు. శ్రీనివాసులురెడ్డిని రాష్ట్ర అగ్రికల్చర్ చైర్మన్‌గా నియమించిన ప్రధాన మంత్రి మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కి, రాష్ట్రరైతుల ద్వారా కృతజ్ఞతలు తెలుపుకుంటునని కనపర్తి గోపినాథ్‌రెడ్డి తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షుడు రామాంజులనాయుడు, తిరుపతి పార్లమెంట్ యువత అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి తదితరులు శ్రీనివాసులురెడ్డిని సన్మానించిన వారిలో ఉన్నారు.

## ప్రజా ప్రగతి ట్రస్టు ఆధ్వర్యంలో ఆటల పోటీలు

కేవీబీ పురం, నవంబరు 12 ప్రభాతవార్త:



కేవీబీపురం మండలంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్స్ ఆర్‌కేవీబీ పురం సదాశివపురం రాజుల కండ్రిగ రాగిగుంట, కాలంగి, అంజూరు, కోవనూరు విద్యార్థులకు మంగళవారం ప్రజాప్రతి ట్రస్టు ఆధ్వర్యంలో ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎల్‌పీ ప్రోగ్రాం మండల కో-ఆర్డినేటర్ చెంచురామిరెడ్డి వరదయ్యపాళెం కో-ఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం, కేవీబీ పురం మండల కో-ఆర్డినేటర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్యంగా ఉండాలంటే విద్యతో పాటు ఆటలాడడం వలన మెదడు చురుకుదనంగాపని చేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో కబడ్డీ ఆటల్లో మొదటి విజేత ఆరే జడ్పీహెచ్ఎస్ బాలికలు రెండవ విజేత కేవీబీ పురంజడ్పీహెచ్ఎస్‌స్కూల్స్ బాలికలు వాలీబాల్ ఆటల్లో మొదటి విజేత అంజూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్స్ బాలుర రెండవ విజేత కోవనూరు జడ్పీహెచ్ఎస్ బాలుర విజేతలు, విజేత సాధించారు. ప్రజాప్రగతి ట్రస్టులో కేవీబీ పురం మండలం కో-ఆర్డినేటర్ వేణుగోపాల్ ఐఎల్‌పీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ చెంచురామిరెడ్డి, వరదయ్యపాళెం మండల కో-ఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం, పీపీటీ సిబ్బంది ఈశ్వరయ్య, గంగయ్య, ఓంకార పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

కేవీబీపురం, నవంబరు 12 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన కేవీబీపురంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రభుత్వం మంజూరు చేసిన వేరుశనగ సబ్సిడీ విత్తన కాయలను రైతులకు ఏవో శ్రీనివాస పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామాంజులనాయుడు, రైతు జిల్లా అధ్యక్షుడు గోపినాథ్‌రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మునస్వామి యాదవ్, కూటమి నాయకులు, బీజేపీ అధ్యక్షులు మునిశేఖర్ యాదవ్, పార్టీ థామస్, ఎస్సీసెల్ అధ్యక్షుడు సాధు, మండలానికి మంజూరైన సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను రైతులకు పంపిణీ చేశారు. మండలానికి కే6 టీసీజీఎస్ రెండు రకాలు మంజూరయ్యాయని, మొత్తం 1696 క్వింటాలు మంజూరయ్యాయని తెలిపారు. ఎకరాకు రెండు క్వింటాళ్ళ పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు సంబంధించిన భూమి పాస్ పుస్తకం జిరా క్స్‌ను వెంట తీసుకురావాలని ఎంపీడీవో రాధారాణి, ఏవో శ్రీనివాస్‌లు తెలిపారు. రైతు నాయకుడు చంద్రప్పనాయుడు, ఏవో శ్రీనివాసు, వ్యవసాయ శాఖ సిబ్బంది, సచివాలయం రజని తదితర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నేడు హిమజ కాలేజీలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

పుత్తూరురూరల్, నవంబరు 12 ప్రభాతవార్త:




స్థానిక పుత్తూరు పట్టణంలో హిమజ డిగ్రీ కాలేజీలో ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థ నిర్వహిం చిన డ్రైవ్‌లో 28 మంది ప్లేస్‌మెంట్ సాధించినట్లు కళాశాల చైర్మన్ ఎం.సురేంద్రరాజు తెలిపారు. ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీ హెచ్ఆర్ సుమి త్జాన్, అనిల్‌కుమార్, ప్రిన్సిపాల్ ఎన్.లోకనాథంరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పురుషోత్తమరాజు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడి మాతృమూర్తి మృతికి నివాళి

విజయపురం, నవంబరు 12 ప్రభాతవార్త:



మండలంలోని విజయపురం దళితవాడలో టీడీపీ సీనియర్ నాయకుడు జాన్ మాతృమూర్తి రాణెమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. ఆమె మృతికి టీడీపీ చిత్తూరు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి చినబాబు ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు శివలింగం, గుణభూషణమ్మ, మురళి, పలువురు టీడీపీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## జనం మతమే జనసేనకు సమ్మతం

- వేణుగోపాల్‌రెడ్డి

**పుంగనూరు,నవంబరు 12 ప్రభాతవార్త :** నియోజకవర్గ అభివృద్ధిలో ఇకపై కులం మతం వర్గం అనేమాట రావద్దని, పేదలు,జనం సంక్షేమమే జనసేన మతంగా ముందుకు సాగుతామని జనసేన పార్టీ నాయకుడు, ఎస్వీఆర్ ట్రస్టు అధ్యక్షుడు ఎన్.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం చదళ్ళలో ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో దారుణ రాజకీయాలకు చరమగీతం పాడిన అభ్యుదయ తేజం,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సారథ్యంలో పుంగనూరు నియోజకవర్గంలో అభివృద్ధికి కొత్త భాష్యం చెబుతామన్నారు.నియోజకవర్గాన్ని స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నేటి వరకు ఎనిమిది దశాబ్దాల పాటూ అగమ్యగోచరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సారథ్యంలో అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. నియోజకవర్గంలో కూటమి నాయకులతో పాటూ రైతులు,పేదలు,యువకుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రణాళికలు వేసి వాటిని సాధ్యం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్వీఆర్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి శివకుమార్‌రెడ్డి, జనసేన సీనియర్ నాయకులు విరూపాక్షి,పార్టీ ఇన్‌చార్జి చిన్నారాయల్,నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో 4వ బ్రాంచి కాలువకు మోక్షం



డక్కిలి, నవంబరు 4 ప్రభాతవార్త; వానలు సకాలంలో కురవకపోవడం వల్ల పంటలు సాగుకు అదును దాటిపోతుందని తెలుగు గంగ కాలువ అంతర్భాగమైన 4వ బ్రాంచికాలువ రైతులు ఇటీవల డక్కిలి మండలానికి వచ్చిన వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు తెలిపారు. గంగ కాలువ నుంచి నీటిని మళ్లించుకునే అవకాశం ఉన్నా బ్రాంచి కాలువ పూర్తిగా పూడిపోవడం, ముళ్లపొదలు పెరిగిపోవడం వల్ల చుక్కనీరు రూడా చెరువలకు చేరడం లేదని వారు తెలిపారు. ఈ కాలువ కింద పలు గ్రామాలకు చెందిన రైతులు భూములు సాగులో ఉన్నాయని వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే రామకృష్ణ యుద్ధ ప్రాతిపధికన కాలువ మరమ్మత్తుల పనులు చేపట్టాలని స్థానిక ఇరిగేషన్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈమేరకు సోమవారం నుంచి పనులు జరుగుతున్నాయి.

# గూడూరు డివిజన్

## ముమ్మరంగా టీడీపీ సభ్యత్వం నమోదు



డక్కిలి, నవంబరు 12 ప్రభాతవార్త : డక్కిలి మండలంలో ముమ్మరంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం జరుగుతున్నట్లు డక్కిలి జెడ్పీటీసీ సభ్యుడు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, డక్కిలి మండలం టీడీపీ అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డిలు తెలిపారు. మంగళవారం వారు డక్కిలిలో విలేకరులతో మాట్లాడుతూ సంస్థాగతంగా తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సభ్యత్వం నమోదు కార్యక్రమం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాలు మేరకు కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేసినట్లు వివరించారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ



సూళ్లూరుపేట, నవంబర్ 12 ప్రభాతవార్త : సూళ్లూరుపేట మండల పరిధిలోని గ్రామ పంచాయతీలను ఏ విధంగా అభివృద్ధి చేయాలన్న అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఐఆర్డి అబ్జర్వర్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయని, 2025-26 అభివృద్ధిపై ప్రత్యేకంగా ప్రణాళికలను రూపొందించేందుకు ఉంచుకొని జడ్పీటిసి, ఎంపిటిసి, సర్పంచులు తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపిడిఓ ప్రమీలరాణి, ఇఓపిఆర్డి శ్రీనివాసరావు, పిఓటి వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ప్రాంగణ ఎంపికలు



కోట, నవంబర్ 12 ప్రభాతవార్త : కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో మంగళవారం యూకే చెందిన బహుళజాతి సంస్థ స్నోవాసిస్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. ఈ ఎంపికలకు బిటెక్ ఫైనలియర్ చదువుతున్న కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 458 మంది ఈ ప్రాంగణ ఎంపికలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు కిషోర్, రాజేష్ మాట్లాడుతూ తమ సంస్థ ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో గత ఐదేళ్లుగా విచ్చేసి విద్యార్థులను ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం సాఫ్ట్‌వేర్ అనలిస్ట్ ఉద్యోగాలతో పాటు డిజిటల్ మార్కెటింగ్, డిజిటల్ డెవలప్‌మెంట్ రంగాల్లో కూడా విద్యార్థులను ఎంపిక చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. వీటిలో ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రూ. 4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించారు. సాఫ్ట్ వేర్ అనలిస్ట్ విభాగానికి చెందిన విద్యార్థులకు కోడింగ్ పరీక్ష, బిజినెస్ డెవలప్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్ విభాగాలకు ఆటిట్యూడ్ రీజనింగ్, ఇంగ్లీష్‌పై పరీక్షలు నిర్వహించారు. ఈ విభాగాల్లో 119 మంది రెండోరౌండ్‌కి అర్హత సాధించారు. రెండో రౌండ్‌లో బృంద చర్చ, కోడింగ్ రౌండ్లు జరుగుతున్నాయి. ఇందులో ఎంపికైన విద్యార్థులకు ఆన్‌లైన్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణ ఎంపికల అధికారి డాక్టర్ ఎస్.కిషందర్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీకి నిధులు ఇవ్వాలి : ఎమ్మెల్యే



వెంకటగిరి, నవంబర్ 12 ప్రభాతవార్త : మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణను ఎమ్మెల్యే రామకృష్ణ వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీలో సిబ్బందిని కోరారు. మున్సిపాలిటీలో అభివృద్ధి నిధుల ప్రతిపాదనలు ఇచ్చారు.

## సర్వేరాళ్లపై జగన్ ఫోటో తొలగింపు



చిల్లకూరు, నవంబర్ 12 ప్రభాతవార్త : చిల్లకూరు మండలం జగన్ ఫోటో తొలగింపుతో రైతులుహర్షం వ్యక్తం చేస్తున్నారు. గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ పెంచలకోన ట్రస్ట్ బోర్డు చైర్మన్ తానంకి నానాజీ సూచనలు మేరకు మండల పార్టీ అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యంలో జగనన్న భూరక్ష పథకంలోని రాళ్ల మీద ఉండే జగన్మోహన్ రెడ్డి ఫోటోని, పేరును తొలగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల కుమార్, గ్రామ సర్పంచ్ బొమ్మిళ్ల త్రివిక్రమ్, గ్రామ ఉపసర్పంచ్ అరిపినేటి విజయభాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాగి చంద్రయ్య, మదనం బేటి భీమా చారి, గ్రామ కార్యదర్శి కావాలి వెంకటరమయ్యా, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు వినయ్ మొగిలి గుంట గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేసారు. రైతులు జగన్మోహన్ రెడ్డి ఫోటోని, పేరుని తొలగించారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వీరభద్ర స్వామి దేవస్థానంలో అన్నదానం



గూడూరు, నవంబర్ 12 ప్రభాతవార్త : గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో కొలువై ఉన్న శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో అన్నదానంలో మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలుగా మారంరెడ్డి వెంకటలక్ష్మి, నారాయణల జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీహరి రెడ్డి, రత్నమ్మ దంపతులు వ్యవహరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని, అన్న ప్రసాదాలను స్వీకరించారు.

## సాగరమాల రోడ్ల కోసం గ్రామసభలు

కోట, నవంబర్ 12 ప్రభాతవార్త : కోట మండలంలోని సాగరమాల రోడ్డు నిర్మాణాల కోసం కొత్తపాలెం, ఊనుగుంటపాలెం గ్రామాల్లో మంగళవారం కోట తహశీల్దార్ జయజయరావు, వాకాడు తహశీల్దార్ రామయ్య, సర్వేయర్ గోపీరెడ్డిలు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుకు కావలసిన పొలాలను ప్రభుత్వం తీసుకుంటుందని, ఆ మేరకు ఎంత భూమికి రోడ్డుకు ఇస్తారో, నష్ట పరిహారం కూడా ప్రభుత్వం ఇస్తుందని తహశీల్దార్ జయజయరావు తెలిపారు. సాగరమాల రోడ్డు నిర్మాణానికి రైతులు సహకరించాలని జయజయరావు కోరారు. రైతుల వద్ద ఉన్న పట్టాలు, పాస్‌పుస్తకాలు, రికార్డులను అధికారులు విచారించారు.

## పిడుగుల వర్షం.. భయాందోళనలో ప్రజలు

కోట, నవంబర్ 12 ప్రభాతవార్త : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కోట మండలంలో సోమవారం అర్ధరాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో మండలంలోని వంజివాక, శ్యామసుందరపురం, ఉచ్చువారిపాలెం గ్రామాల్లో పిడుగులు పడ్డాయి. ఎవరికీ ఎలాంటి నష్టం జరగలేదు. వంజివాకలో మాత్రం టెంకాయచెట్టుపై పిడుగు పడటంతో ఆ చెట్టు పూర్తిగా కాలిపోయింది. శ్యామసుందరపురంలో ఓ మిద్దెపైన పిడుగు పడటంతో అక్కడ వాటర్ ట్యాంకు దెబ్బతిన్నది. అయితే మంగళవారం సాయంత్రం వరకు వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఈ వర్షాలతో రైతులు ఊరట చెందుతున్నారు.

**సూపర్‌సిక్స్ బడ్జెట్ విడుదలపై హర్షం :**

రాష్ట్రప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాలకు పూర్తిస్థాయిలో బడ్జెట్ పెట్టిందని తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో దెబ్బతిన్న వ్యవస్థలను తిరిగి నిలబెట్టేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని అన్నారు. విద్య, సంక్షేమం, వ్యవసాయానికి పెద్దపీట వేశారని తెలిపారు. మొత్తానికి ఈ బడ్జెట్ జిల్లా ప్రజలకు ఆశాజనకంగా ఉందన్నారు.

## జగన్‌ను కలిసిన మున్సిపల్ ఛైర్మన్ శ్రీమంత్‌రెడ్డి



సూళ్లూరుపేట, నవంబర్ 12 ప్రభాతవార్త : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం సూళ్లూరుపేట మున్సిపల్ ఛైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలోని తాడేపల్లిలో పలువురు నేతలు కలిశారు. ఎన్నికల అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబంతో సాన్నిహిత్యం ఉన్న దివంగత దబ్బల రాజారెడ్డి కుమారుడైన ప్రస్తుత మున్సిపల్ ఛైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జగన్‌ను కలిసిన వారిలో పార్టీ పట్టణ అధ్యక్షులు కళత్తూరు శేఖర్‌రెడ్డి, గండవరం సురేష్‌రెడ్డి, గోగుల తిరుపాల్, శరత్‌గౌడ్, నరేష్ తదితరులు ఉన్నారు.

## సమగ్రశిక్షా అధికారుల సమీక్ష



కోట, నవంబర్ 12 ప్రభాతవార్త : కోటలోని మండల విద్యాశాఖ కార్యాల యంలో మంగళవారం జిల్లా సమగ్ర శిక్షా అధికారుల సమీక్ష సమావేశం ఎంఇఓ మస్తానయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎంఇఓ శివశంకర్, పిపిడి కోఆర్డినేటర్ ప్రేమ్‌కుమార్ హాజరై సమీక్షించారు. అపార్ ఐడి జనరేషన్‌కు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు త్వరగా కార్యక్రమాలు పూర్తి చేయాలని కోరారు.

## ఈద్గా కోసం నెలవలను కలిసిన ముస్లిం మతపెద్దలు

నాయుడుపేట టౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త :నాయుడుపేట మున్సిపాలిటీ, మండల ముస్లింల చిరకాల కోరిక అయిన ఈద్గా కోసం మంగళవారం సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యంను ముస్లిం పెద్దలు కలిసి విన్నవించారు. నాయుడుపేట మున్సిపాలిటీతో పాటు మండలంలో వేలాదిగా ఉన్న ముస్లింల చిరకాల కోరిక అయిన ఈద్గా నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించాలని 786 రఫీ ఆధ్వర్యంలో పలువురు ముస్లిం పెద్దలు, నేతలు నెలవల సుబ్రహ్మణ్యంను కలిశారు. నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముస్లింల కోసం గతంలోనే హామీ ఇచ్చి ఉన్నామని, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఇందుకోసం కృషి చేసి వీలైనంత త్వరగా ముస్లిం పెద్దలకు స్థలం ఇప్పించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

## వ్యవసాయపై అవగాహన కలిగివుండాలి



నాయుడుపేట టౌన్, నవంబరు 12 ప్రభాతవార్త : గ్రామాల్లో రైతులు వ్యవసాయసాగుపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి వ్యవసాయాన్నిసాగు చేపట్టాలని నాయుడుపేట వ్యవసాయాధికారి గణేష్ అన్నారు. ఆయన మంగళవారం నాయుడుపేట మండలంలోని కాసులూరు, కూచివాడ గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీఈవో



వాకాడు, నవంబర్ 12 ప్రభాతవార్త : వాకాడు మండల పరిషత్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మోహన్ రావు తనిఖీ చేశారు. మండల పరిషత్ కార్యాలయం లోని ఎంపీడీవో అన్నపూర్ణారావును వివరాలు అడిగి తెలుసుకున్నారు, రికార్డులను పరిశీలించారు. ఆయన మండల పరిషత్ అధికారులకు సిబ్బందికి తెలియజేస్తూ ప్రభుత్వ పథకాలలో మండల అభివృద్ధి పనులలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు, కార్యాలయాలకి అనేక పనుల మీద ప్రజలు వస్తుంటారని, వారికి సరైన సమాధానం తెలియజేయాలని అధికారులకు ఆయన సూచించారు. అనంతరం తిరుమూరు గ్రామంలోని గతంలో జరిగిన సంఘటనను విచారించి వెళ్లినట్లు ఎంపీడీవో అన్నపూర్ణ రావు తెలిపారు.

## సీఈవోని కలిసిన మాజీ ఏఎంసీ ఛైర్మన్

వాకాడు, నవంబర్ 12 ప్రభాతవార్త : ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్తు సీఈవో మోహన్ రావును మంగళవారం వాకాడు మండల పరిషత్ కార్యాలయంలోని మాజీ ఏఎంసి ఛైర్మన్ కొడవలూరు దామోదర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

## మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలి : సిపిఐ



వెంకటగిరి, నవంబర్ 12 ప్రభాతవార్త : పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బాలకృష్ణ కోరారు. ఏఐవైఎఫ్ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గత ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు పట్టణంలో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలి ఇవ్వడం జరిగినది. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదల గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ వార్డ్ సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి, ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కేఎంయు) జిల్లా అధ్యక్షులు జె తులసి రాజన్, వెంకటగిరి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి బాలకృష్ణ , ఢిల్లీ, కె రమణయ్య, బాలాజీ ఏఐవైఎఫ్ నియోజవర్గ కార్యదర్శి జై కృష్ణ, అజయ్ పాల్గొన్నారు.

## క్రికెట్ సబ్ సెంటర్లలో ఇన్ఫ్రాస్ట్రక్చర్‌కి శ్రీకారం



గూడూరు, నవంబర్ 12 ప్రభాతవార్త : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కేసినేని చిన్ని, సానా సతీష్ బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని క్రికెట్ సబ్ సెంటర్లలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కొరకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మంగళవారం ఏసీఏ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఛైర్మన్ విజయ కుమార్ గూడూరుకి విచ్చేసి అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలోని ఏసిఏ సబ్ సెంటర్‌ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ సబ్ సెంటర్ కి కావలసిన కాంక్రీట్ పిచ్, ఆస్ట్రోటర్ఫ్ వసతులను ఏర్పాటు చేసేందుకు నివేదిక అందజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కొణిదల మునిగిరీష్, తిరుపతి జిల్లా క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస మూర్తి, జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్ ఏసీఏ కోచ్ లవ కుమార్, సబ్ సెంటర్ అసిస్టెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు నుండి తిరుమల వెళ్లే బస్సులను పునరుద్ధరించాలి



గూడూరు, నవంబర్ 12 ప్రభాతవార్త : గూడూరులోని గతంలో రైల్వేస్టేషన్ నుండి 14 బస్సులు నేరుగా తిరుమలకు వెళ్లేవని, కానీ గత ప్రభుత్వం వాటిని నిలిపివేశారని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం మంగళగిరిలో అసెంబ్లీ సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డిని కలిసి రవాణ సమస్యలపై గూడూరు ఎమ్మెల్యే వినతిపత్రం అందించారు. గూడూరు పట్టణం జంక్షన్ అయినందువలన అన్నిప్రాంతాల వారు ఇక్కడకు వచ్చి నేరుగా తిరుమలకు వెళ్ళేవారు. వాటిని నిలుపుదల చేయడం వలన తిరుమలకు వెళ్లే భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. రవాణా శాఖామంత్రి సానుకూలంగా స్పందించి తిరుమలకు వెళ్లే బస్సులను తిరిగి పునరుద్ధరణ చేయించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## శివప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం



గూడూరు, నవంబర్ 12 ప్రభాతవార్త : గూడూరు మండలం పోటుపాలెం గ్రామంలోని శ్రీనివాస గిరిజన కాలనీకి చెందిన దగదర్తి శివప్రసాద్ అనే యువకుడు పాల రవాణా చేయడం ద్వారా తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ప్రమాదావశాత్తు బైపాస్ వద్ద జరిగిన ప్రమాదంలో ప్రసాద్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాదకర సంఘటన తెలిసిన వెంటనే పోటుపాలెం గ్రామ యువత, ప్రజలు ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. మన్నరపు నరేష్, కౌశిక్ రెడ్డి, గాలి ప్రకాష్ నాయుడు, పోటుపాలెం ఎంపీయూపీ పాఠశాల సిబ్బంది, గూడూరు నాగరాజు, సవిడి కిషోర్, గ్రామ యువత అందరూ కలసి సహాయ చేశారు. ఈ సందర్భంలో గాలి ప్రకాష్ నాయుడు, మధులు మాట్లాడుతూసహాయం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గూడూరు వాసికి ఉత్తమ అధ్యాపకుడుగా అవార్డు



గూడూరు, నవంబర్ 12 ప్రభాతవార్త : గూడూరు మండలం తిరువెంగళ యాపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ పి మునిరాజా రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడిగా అవార్డును రాష్ట్ర ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేతుల మీద అందుకున్నారు. నెల్లూరు కేఎసి ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న ముని రాజాకు రాష్ట్ర ఉత్తమ అవార్డు రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# 13 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

### రంపాలు, గొడ్డళ్లలతో పాటు రెండు ఆటోలు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం




తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 12 ప్రభాతవార్త : చిత్తూరు జిల్లా కల్లూరు సమీపంలోని అడవుల్లోకి ఎర్రచందనం కోసం చొరబడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు, వారి నుంచి గొడ్డళ్లు, రంపాలు, రెండు ఆటోలు, ఒక మోటారు సైకిల్‌లను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ జి. బాలిరెడ్డి తెలిపారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశంలో ఆర్ఐ (ఆపరేషన్స్) కే. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐలు కేఎస్ కే. లింగాధర్, వై. విశ్వనాథ్, స్థానిక అటవీ శాఖ ఎఫ్‌బీఓ పీ.శ్రీదేవిల బృందం సోమవారం చిత్తూరు జిల్లా ఐరాల అటవీ ప్రాంతానికి చేరుకున్నారని చెప్పారు. అక్కడ నిషేధిత అటవీ ప్రాంతం వద్ద అడవిలోకి చొరబడేందుకు రెండు ఆటోలలోను, ఒక మోటారు సైకిల్ పై కొంత మంది వ్యక్తులు దిగారని, వారిని టాస్క్ ఫోర్సు సిబ్బంది చట్టుముట్టడంతో కొందరు పారిపోగా, 13మందిని పట్టుకోగలిగారని వివరించారు. వారి నుంచి 4 పిడిలేని ఇనుప గొడ్డళ్లు, బారిస, రంపపు చుట్టలు స్వాధీనం చేసుకున్నారని అన్నారు. వారిలో 10మంది తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన వారు కాగా, మరొకరు కల్లకరుచ్చి జిల్లాకు చెందిన వారు, మరో ఇద్దరు చిత్తూరు టవునుకు చెందిన వ్యక్తులుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించగా, సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

# పైపై సోకులు... వర్షం వస్తే ఇబ్బందులు

### నసత్యవేడు ఎంపీడీవో కార్యాలయం పరిస్థితి ఇది..!



సత్యవేడు, నవంబరు 12 ప్రభాతవార్త: మండల ప్రగతికి దిశా నిర్దేశం చేసే సత్యవేడు మండల పరిషత్ కార్యాలయం వర్షం వస్తే ఎక్కడి గోడలు అక్కడ తడిసి ముద్దవుతున్నాయి. మూడేళ్లుగా ఆఫీస్ మెయింటెనెన్స్, ఇతర రిపేర్ల పేర్లు మీద మండల పరిషత్ నిధుల్లో లెక్కలు చెబుతున్నాయి. గత మూడేళ్ళ కాలంలో కార్యాలయ సముదాయాన్ని పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టలేని దుస్థితిలో అధికార యంత్రాంగం ఉందని మండల వాసులు వాపోతున్నారు. ప్రధానంగా సమావేశపు సముదాయం, జడ్పీటీసీ సభ్యురాలు కూర్చునే గది ముందు వైపు ఉండే పరిసరాలు పెచ్చులూడి పోయి కనిపిస్తున్నాయి. ప్రస్తుతం అధికారులు కూర్చునే వీడియో కాన్ఫరెన్స్ రూమ్‌కూడా చినుకు పడితే చుట్టూ గోడలు తడిసి ముద్దవుతున్నాయి. కొన్ని గదులు తలుపులు కూడా దెబ్బతిని ఉన్న పట్టించుకునే దిక్కు లేదు. మండల పరిషత్‌కార్యాలయం, వెలుగు, ఉపాధి, మండల విద్యాశాఖ, గృహ నిర్మాణ శాఖ అధికారుల కార్యాలయాలు ఒకే సముదాయాన్ని ఉంది. వివిధ పనులు నిమిత్తం మండల ప్రజలు ఈ కార్యాలయాలకు వస్తుంటారు. కనీస వసతులు కూడా ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారని తెలిపారు. మరుగుదొడ్ల వసతి, మంచినీటి వసతులు అంతంత మాత్రమే. ఇక ఎక్కడబడితే అక్కడ పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి చిట్టాడని తలపిస్తున్నాయి. సాయంత్రం మూడు దాటితే ఈ కార్యాలయం వచ్చే వారికి దోమకాటు తప్పడం లేదు. కనీసం ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలతో అన్ని కార్యాలయం పరిసరాలను శుభ్రం చేసుకుని ఆహ్లాదకరంగా మొక్కలు పెంచుకోవడానికి అవకాశాలు ఉన్నప్పటికి ఆచరణ దిశగా పాలకవర్గం, అధికార యంత్రాంగం, అడుగులు వేయకపోవడం విస్మయం కలిగించే అంశం.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఈఓ



కాణిపాకం, నవంబర్ 12 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్ మంగళవారం పరిశీలిం చారు. మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా కోట్లాది రూపాయల వ్యయంతో భక్తుల సౌకర్యార్థం పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగు తున్నాయి. ఈమేరకు వినాయకసదన్ 3,4వ అంతస్థుల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. వినాయకసదన్ నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తి చేసి భక్తులకు అందబాటులోకి తీసుకురావాలని ఆయన ఆలయాఈఈ వెంకట నారాయణకు సూచించారు. అలాగే 100 అడుగుల రోడ్డు నిర్మిస్తున్న నూతన ఆర్చి పనులను గోశాల నందు గోవులను పరిశీలించారు. గోశాలలోని గోవులను శుభ్రంగా వుంచుకో వాలని సిబ బ్బందికి సూచించారు. అలాగే గోశాల పరిసరాలను పరిశీలిం చారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, ఎలక్ట్రికల్ ఏఈ పవన్, బాలాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు శివయ్య ప్రసాదాలు



శ్రీకాళహస్తి, నవంబర్ 12 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయ కార్య నిర్వహణాధికారిగా బాధ్యతలు చేపట్టిన టి.బాపిరెడ్డి మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్‌ను మర్యాద పూర్వకంగా కలసినారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ మహిమాన్వితమైన శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. కాబట్టి భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకొని దర్శనాలు, పూజలు జరిపించుకొనుటకు వీలుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఇఓ ఆలయంలో కార్తీక మాసం పూజలు, ఏర్పాట్లును వివరించారు. ఈనెల 15న ఊంజల్ సేవ, అలాగే 30న స్వర్ణమ్మ హారతులు కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఇఓ బాపిరెడ్డి కలెక్టర్‌కు వివరించారు.

## అపాచి బస్సుకు త్రుటిలో తప్పిన ప్రమాదం!

దొరవారిసత్రం నవంమర్ 12 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలోని గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో సూల్లూరుపేట నియోజకవర్గం పరిధిలోని అపాచి, శ్రీసిటీ లలోని పలు కంపెనీలకు నిత్యం మండల పరిధిలోని పలు గ్రామాలనుండి ప్రజలు వారి బ్రతుకు జీవనం నిమిత్తం ప్రైవేటు కంపెనీ బస్సులలో ప్రయానిస్తూ ఉంటారు. కాని గత కొంతకాలంగా ఈ ప్రైవేటు కంపేనీ బస్సులు నిత్యం ప్రమాదాలకు గురౌతున్నాయి. యాజమాన్యం నిర్లక్షా దోరని వల్ల డ్రైవర్లు అధిక వేగంతో నపడం వల్ల ప్రైవేటుకంపెని బస్సులు వరుస ప్రమాదాలకు గురౌతున్నాయని స్థానికులు వాపోతున్నారు. దొరవారిసత్రం మండలం బుదూరు గ్రామ సమీపంలో మంగళవారం ఉదయం అపాచి పరిశ్రమ బస్సుకు తీటిలో తప్పిన పెను ప్రమాదం. బుదూరు గ్రామ సమీపంలోని కార్మికులను అపాచి పరిశ్రమకు తీసుకెళ్ళున్న బస్సు బుదూరు సమీపంలో బస్సు రోడ్డు పక్కకు ఒరగడంతో ఒక్కసారిగా కార్మికులు బయాందోళనకు గురైనారు. ఈ బస్సులో 40 మందికి పైగా కార్మికులు ప్రయానిస్తున్నారు ఎవరికి ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోకపోండంతో కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు ప్రవేటు బస్సులపై దృష్టి సాగించి వరుస బస్సు ప్రవదాలను అరికట్టాలని కోరుకుంటన్నారు.

## రసవత్తరంగా ఎన్జీరంగా అంతర్ కళాశాలల క్రీడా పోటీలు



తిరుపతి విద్య, నవంబర్ 12 ప్రభాతవార్త: ఎస్వీ వ్యవసాయ కళాశాల వేదికగా రెండు రోజులుగా జరుగుతున్న ఎన్జీరంగా వర్సిటీ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. రెండవ రోజు 18 అగ్రికల్చరల్ కళాశాలల విద్యార్థులు పలు విభాగాలలో పోటీ పడ్డారు. వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, కార్యరమ్స్, చెస్ విభాగాలలో విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారు. బుధవారం జరగనున్న ఫైనల్ మ్యాచ్లలో విజేతల ఎవరనేది తేలనుంది. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంవీ రమణ, ఫిజికల్ డైరెక్టర్ రవికాంత్ రెడ్డి టోర్నమెంట్‌ను పర్యవేక్షిస్తున్నారు. పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కళాశాలలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

## జపాన్ బృందాన్ని కలసిన మహిళా వర్సిటీ అధికారులు

తిరుపతి విద్య, నవంబర్ 12 ప్రభాతవార్త: ఉన్నత విద్యలో జపాన్ తో కలసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జపాన్ కు చెందిన టోయామా ప్రిఫెక్చర్ విద్యాసంస్థను రాష్ట్రానికి ఆహ్వానించింది. ఇందులో భాగంగా విజయవాడ ఆచార్య ఎన్జీరంగా వర్సిటీలో పర్యటిస్తున్న జపాన్ బృందాన్ని మహిళా వర్సిటీ అధికారులు మంగళవారం కలిశారు. వీసీ ప్రొఫెసర్ వి ఉమ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జపాన్ టోయామా ప్రిఫెక్చర్తో విద్యా సహకారాన్ని బలపరచడానికి కృషి చేస్తోందన్నారు. జపాన్ తో ఎంఓయూ కుదుర్చుకోవడం ద్వారా విద్యార్థుల పరస్పర మార్పిడి, ద్వంద్వ డిగ్రీ కోర్సులు ప్రవేశపెట్టడం, పరిశోధన ప్రాజెక్టుల విషయంలో కలసి పనిచేసే అవకాశం ఉంటుందన్నారు.